తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
తెలుగు దిన పత్రిక
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
సంపుటి : 2 | సంచిక : 279 | మంగళ వారం | 04 - 03 - 2025 | పేజీలు : 8 | వెల : 5.00 www.telanganamuchatlu.in


# టీచర్ ఎమ్మెల్సీగా బీజేపీ అభ్యర్థి కొమురయ్య విజయం




**కరీంనగర్ జిల్లా, తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**
కరీంనగర్-నిజామాబాద్-ఆదిలాబాద్-మెదక్ ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా బీజేపీ అభ్యర్థి మల్క కొమురయ్య విజయం సాధించారు. పీఆర్‌టీయూ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డిపై విజయం సాధించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొత్తం 25,041 ఓట్లు పోలవ్వగా.. అందులో 897 ఓట్లు చెల్లుబాటు కాలేదు. మొత్తం చెల్లుబాటు అయిన 24,144 ఓట్లలో బీజేపీ అభ్యర్థి కొమురయ్యకు 12,959 ఓట్లు వచ్చాయి. ఇక పీఆర్‌టీయూ అభ్యర్థి మహేందర్ రెడ్డి 7,182 ఓట్లతో రెండో స్థానంలో నిలిచారు. ఇక అశోక్ కుమార్‌కు 2,621 ఓట్లు వచ్చాయి.

**వరంగల్-ఖమ్మం-నల్గొండ ఎమ్మెల్సీగా శ్రీపాల్‌రెడ్డి విజయం**

ఇక వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్‌టీయూ టీఎస్ అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డి విజయం సాధించారు. అధికార పార్టీ కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి, రేవంత్ రెడ్డి సన్నిహితుడు గాల్‌రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి మూడో స్థానానికే పరిమితమయ్యాడు. అలుగుబెల్లి నర్సిరెడ్డి రెండో స్థానంలో ఉన్నారు. ఇక ఈ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎమ్మెల్సీ కోదండరామ్‌కు భారీ షాక్ తగిలింది. ఆయన బలపరిచిన పన్నాల గోపాల్‌రెడ్డికి కేవలం 24 ఓట్లు మాత్రమే వచ్చాయి.





# తెలంగాణకు అన్యాయం జరుగుతోంది

**తెలంగాణ ఎంపీలతోపాటు నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు సమావేశం**

**ప్రాజెక్టులకు సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ) క్లియరెన్స్ ఇంకా రాలేదు**

**తెలంగాణలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలి**

**కృష్ణా ట్రిబ్యునల్ ద్వారా తెలంగాణకు అధిక నీరు ఇచ్చేలా సహకరించాలి**

**ఇండియా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ నుంచి తెలంగాణకు 50 ఏళ్ల పాటు దీర్ఘకాలిక వడ్డీ లేని రుణం ఇవ్వాలి**

**ఏపీ ప్రభుత్వంపై సీఎం రేవంత్ సంచలన ఆరోపణలు**

**న్యూఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**
కృష్ణా జలాల వినియోగంలో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణా బేసిన్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అధిక నీటిని తీసుకుంటోందని ఆయన విమర్శించారు. నీటి తరలింపును అడ్డుకోవాలని తాము కేంద్రాన్ని కోరామని స్పష్టం చేశారు. సోమవారం న్యూఢిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీ.ఆర్. పాటిల్‌తో సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పలువురు తెలంగాణ ఎంపీలతోపాటు నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన ప్రాజెక్టులు, కృష్ణా, గోదావరి నదీ జలాల కేటాయింపు, వినియోగంపై సుదీర్ఘంగా చర్చించారు. అలాగే ఇటీవల జరిగిన ఎస్ఎల్‌బీసీ టన్నెల్ సంఘటనను సైతం మంత్రికి వీరు సోదాహరణగా వివరించారు. అనంతరం కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ కార్యాలయం వెలుపల సీఎం రేవంత్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ చేపడుతోన్న బనకచర్లపై తమ అభ్యంతరాన్ని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు తెలియజేశామన్నారు. అయితే ఏపీ నుంచి ఈ బనకచర్ల ప్రాజెక్ట్‌పై తమకు ఎలాంటి డీపీఆర్ రాలేదని మంత్రి వివరించారని చెప్పారని తెలిపారు. అలాగే పాలమూరు, రంగారెడ్డి, సమ్మక్క - సారక్క ప్రాజెక్టులకు.. త్వరగా నీటి కేటాయింపులు చేయాలని మంత్రిని కోరినట్లు ఆయన వివరించారు. ఇక తమ ప్రాజెక్టులకు సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ) క్లియరెన్స్ ఇంకా రాలేదని పేర్కొన్నారు. మరోవైపు తెలంగాణలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని కోరామని చెప్పారు. గోదావరి జలాలను అనుసంధానం చేసే అంశాన్ని కేంద్ర మంత్రికి వివరించామన్నారు. సమ్మక్క సారక్క, సీతారామ ప్రాజెక్టులకు నికర జలాల కేటాయింపులు ఇంత వరకు జరగలేదని తెలిపారు. అలాంటి పరిస్థితుల్లో తమ ప్రాజెక్టులకు ఎందుకు అభ్యంతరం చెబుతోందంటూ ఏపీపై సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. తమ ప్రాజెక్టులకు, శాశ్వత కేటాయింపులు జరిగిన తర్వాతే నికర జలాలు ఉన్నాయనేది లెక్క తేలుతుందని ఆయన వివరించారు. తెలంగాణలో గోదావరి నదిపై నిర్మిస్తున్న ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు పూర్తయిన తర్వాత ఇతర ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని ఆయన అభిప్రాయపడ్డారు. గోదావరి వరద జలాలను బనకచర్లకు తరలిస్తామని అంటున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇక నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. నాగార్జునసాగర్, శ్రీశైలం నుంచి ఆంధ్రప్రదేశ్ తీసుకు వెళ్తున్న అధిక జలాలను ఆపాలని కేంద్రమంత్రి సీఆర్ పాటిల్‌ను తాము కోరామన్నారు. కేంద్రం అత్యవసరంగా జోక్యం చేసుకొని ఈ అన్యాయాన్ని ఆపాలని ఆయనకు విజ్ఞప్తి చేశామన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. గోదావరిపై ఏపీ ప్రభుత్వం ప్రతిపాదించిన బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు తాము అభ్యంతరం చెప్పామని ఆయన స్పష్టం చేశారు. అయితే దీనిపై ఏపీ నుంచి ఎటువంటి నివేదిక రాలేదని.. ఈ అంశంలో తెలంగాణ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుంటామని కేంద్ర మంత్రి.. ■ మిగతా 6లో..

# బీఎస్‌పీ నుంచి మేనల్లుడిని బహిష్కరించిన మాయావతి

**లక్నో, తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**
బహుజన్ సమాజ్ పార్టీ అధినేత్రి మాయావతి సోమవారం మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. తన మేనల్లుడు ఆకాశ్ ఆనంద్‌ను పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. పార్టీ ప్రయోజనాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. పార్టీకి సంబంధించిన అన్ని పదవుల నుంచి ఆకాశ్ ఆనంద్‌ను తొలగిస్తున్నట్లు ప్రకటించిన రోజులోపే మాయావతి ఈ కీలక నిర్ణయం తీసుకోవడం విశేషం. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో కాన్షీరాం క్రమశిక్షణా సంప్రదాయానికి అనుగుణంగా ఆకాశ్ ఆనంద్‌ను ఆయన మామగారిని బహిష్కరించినట్టే పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు మాయవతి తెలిపారు. దీనికి ముందు ఆకాశ్ ఆనంద్‌ను పార్టీ పదవుల నుంచి తొలగిస్తూ మాయావతి వరుస ట్వీట్లు చేశారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన కారణంగా ఆకాశ్ ఆనంద్ మామ అశోక్ సిద్ధార్థ్ నుంచ పార్టీ నుంచి బహిష్కరించామన్నారు. దీనిపై ఆకాశ్ ఆనంద్ పశ్చాత్తాపం వ్యక్తం చేస్తాడని భావించినా అతను రాజకీయ అపరిపక్వత చూపించారని అన్నారు. ఆకాశ్ వివరణ చాలావరకూ తన మామ ప్రభావంతో, అహంకారపూరితంగా ఉందన్నారు. ఇది పార్టీ లక్ష్యాలకు విరుద్ధమని మాయావతి చెప్పారు. ఇలాంటి వారు ఇంకా ఉంటే పార్టీ నుంచి తప్పుకోవచ్చని సూచించారు. పార్టీ పదవుల నుంచి తొలగించిన అనంతరం అశోక్ ఆనంద్ మాట్లాడుతూ, పార్టీ పదవుల నుంచి తొలగించడం భావోద్వాగానికి గురి చేసిందని అన్నారు. "ఇదొక పెద్ద సవాలు. పరీక్ష కష్టం, పోరాటం సుదీర్ఘం" అని అన్నారు. త్యాగం, విధేయత, అంకితభావం వంటి పాఠాలను మాయావతి నాయకత్వంలో తాను నేర్చుకున్నానని చెప్పారు. పార్టీ సిద్ధాంతాలు ఒక ఐడియా కాదని, జీవనవిధానమని చెప్పారు. మాయవతి తీసుకునే ఎలాంటి నిర్ణయానికైనా తాము కట్టుబడి ఉంటామని, గౌరవిస్తామని చెప్పారు. బీఎస్‌పీ నిజమైన కార్యకర్తగా పార్టీ కోసం, సమాజ హక్కుల కోసం పోరాడతానని తెలిపారు.

# మావోయిస్టులపై ఎన్‌కౌంటర్లను నిలిపివేయాలి..

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**




ఛత్తీస్‌గఢ్‌లో ఆదివాసీలు, మావోయిస్టులపై జరుగుతున్న ఎన్‌కౌంటర్లను నిలిపివేసేందుకు చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ జి. లక్ష్మణ్, సీఎల్ సీ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి ఎన్.నారాయణరావు డిమాండ్ చేశారు. హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ప్రకృతి, ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు పన్ని 2024 జనవరి నుంచి ఛత్తీస్‌గఢ్‌లో ఎన్ కౌంటర్లు చేస్తూ అమాయక ఆదివాసీలు, కార్యకర్తల ప్రాణాలను తీసిందని ఆరోపించారు. ఈ ఘటనలపై సుప్రీంకోర్టు.. ■ మిగతా 6లో..

# ఒక్క హామీ కూడా నెరవేర్చని అసమర్థ ముఖ్యమంత్రి

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**



ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చని అసమర్థ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన 15 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. కల్యాణ లక్ష్మీ డబ్బులు వస్తాయనే ఆశతో అప్పు చేసి ఆడపిల్ల పెళ్లి చేస్తున్నారని అన్నారు. సకాలంలో చెక్కులు అందజేయక పోవడంతో తల్లిదండ్రులు అప్పులపాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన హామీ మేరకు కల్యాణ లక్ష్మీ డబ్బులతో పాటు తులం బంగారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చి 14 నెలలు గడిచినా కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరు మారడం లేదని ఆరోపించారు. ఎక్కడేసిన గొంగడి అక్కడే ఉందని విమర్శించారు. ప్రజల కోసం, ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం ఆలోచించాలని సూచించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని రేవంత్ సర్కార్‌కు సబితా ఇంద్రారెడ్డి సూచించారు. ప్రజాపాలనను గాలికి వదిలేశారని విమర్శించారు. రాష్ట్రమంతా సమస్యల సుడిగుండంలో ఉంద న్నారు. ప్రజల మౌలిక సమస్యల పరిష్కారం కూడా చేయలేని స్థితిలో కాంగ్రెస్ సర్కారు ఉందని మండిపడ్డారు. మాటలు చెప్పుడు తప్ప చేతలు మాత్రం శూన్యమని అన్నారు.

**డ్రంక్ అండ్ డ్రైవ్‌లో నాలుగోసారి**

# పట్టుబడ్డ వ్యక్తి..

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**
మద్యం సేవించి బైక్ నడుపుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులో నాలుగోసారి పట్టుబడిన ఓ వ్యక్తికి కోర్టు రెండు రోజుల జైలు శిక్ష విధించింది. హైదరాబాద్‌లోని ఎల్బీనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. ట్రాఫిక్ పోలీసుల కథనం ప్రకారం.. ఎల్బీనగర్ ట్రాఫిక్ పోలీసులు గత నెల 24న డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తుండగా మద్యం సేవించి బైక్ నడుపుతూ సింగరేణి కాలనీకి చెందిన ఎం. జగదీశ్ (35) పట్టుబడ్డాడు. మద్యం సేవించి వాహనం నడుపుతూ నాలుగోసారి డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన జగదీశ్ కోర్టుకు హాజరు కాకుండా నాటి నుంచి తప్పించుకుని తిరుగుతున్నాడు. తప్పించుకు తిరుగుతున్న జగదీశ్ ను సోమవారం పోలీసులు అదుపులోకి తీసుకొని ఎల్బీనగర్‌లోని ఆరో ప్రత్యేక మెట్రోపాలిటన్ న్యాయస్థానం జడ్జి ముందు హాజరపరిచారు. మందు బాబు జగదీశ్‌కు రెండు రోజుల జైలు శిక్ష విధించారని ఎల్బీనగర్ ట్రాఫిక్ సీఐ దొంగరి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ■ మిగతా 6లో..

# చిరుధాన్యాల సాగుకే అధిక ప్రాధాన్యత

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**



చిరుధాన్యాల ఉత్పత్తులకు దేశవ్యాప్తంగా ఎంతో డిమాండ్ ఉందని కేంద్ర వ్యవసాయ సహాయ శాఖ మంత్రి భగీరథ చౌదరి తెలిపారు. తక్కువ పెట్టుబడులతో అధిక దిగుబడులు చిరుధాన్యాల సాగు వల్లే సాధించవచ్చని పేర్కొన్నారు. హైదరా బాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో సోమవారం జాతీయ చిరుధాన్యాల కిసాన్ మేళాను నిర్వహించారు. భారతీయ చిరుధాన్యాల సంస్థ ఐసీఏఆర్‌ఐఎన్ఆర్ ఎన్ ఆర్ సంచాలకులు తార సత్యవతి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి కేంద్రమంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి భగీరథ చౌదరి మాట్లాడుతూ.. భారత్‌లో చిరుధాన్యాల సాగుకు వాతావరణ పరిస్థితులు, నేలలు అనుకూలంగా ఉన్నాయని తెలిపారు. కరోనా అనంతరం చిరుధాన్యాల ఉత్పత్తులకు అధిక డిమాండ్ పెరిగిందని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో దేశంలో గల వివిధ రాష్ట్రాల నుంచి ఎస్సీ, ఎస్టీ రైతులు ఈ సదస్సుకు హాజరు కావడం అభినందనీయమని కొనియాడారు. చిన్న కమతాలు ఉన్నాయని దిగులు చెందకుండా చిరుధాన్యాల సాగు మంచిగా పండించి అధిక ఉత్పత్తిదారులకు ఎక్కువ ధరలకు చెల్లించే వారికే విక్రయించాలని ఆయన సూచించారు. చిరుధాన్యాల సాగుకు ప్రోత్సహించడం వల్ల పర్యావరణ పరిరక్షణ వేసవిలో సైతం వాతావరణంలో వచ్చే మార్పులను తట్టుకుని అధిక దిగుబడులు ఇస్తుందని తెలిపారు. చిన్న, సన్నకారు రైతులకు చిరుధాన్యాల సాగు వరమని.. అందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అతి తక్కువ రసాయన ఎరువులు తప్పని పరిస్థితుల్లో వాడాలని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ అల్దాస్ జానయ్య అన్నారు. చిరుధాన్యాలకు జనాలు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం, అధిక ధరలు దేశవ్యాప్తంగా ప్రాధాన్యత సంతరించుకుంటుందని అన్నారు. తక్కువ వర్షపాత కాల ప్రాంతాల్లో కూడా చిరుధాన్యాలు పండుతాయని తెలిపారు. ప్రధాని మోదీ ఆదేశాల మేరకు వికసిత్ భారత్‌లో భాగంగా చిరుధాన్యాల అధునాతన సాగు పద్ధతులు, ఉత్పత్తులు, పరిశ్రమల స్థాపనకు సలహాలు, సూచనలు అందిస్తామని తెలిపారు.



# తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ..?

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**
తెలంగాణలో రాజకీయాలు రోజురోజుకు రసవత్తరంగా మారుతున్నాయి. ఇప్పటికే అధికార ప్రతిపక్ష నేతల మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లతో ఎప్పుడు ఎలాంటి పరిణామాలు ఎదురవుతాయోనన్న ఆసక్తి నెలకొనగా.. ఇలాంటి సందర్భంలో అనూహ్య పరిణామం నెలకొంది. కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్‌పై హస్తం పార్టీ వేటు వేసింది. పార్టీ నుంచి తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేసింది. గత కొంతకాలంగా బీసీ నినాదం ఎత్తుకున్న తీన్మార్ మల్లన్న వేదిక దొరికినప్పుడల్లా సొంత పార్టీలోని ఓ వర్గం నేతలపై అనుచిత వ్యాఖ్యలతో నిందిస్తుండటం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. దీంతో పాటు.. రేవంత్ రెడ్డి సర్కార్ అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన సర్వే రిపోర్టుపై వివాదాస్పద వ్యాఖ్యలు చేయటమే కాకుండా.. ఆ నివేదికను కాల్చేయటం కూడా.. ■ మిగతా 6లో..



# మెరుగైన వైద్య సేవలు అందించడానికి కృషి చేయాలి

**హనుమకొండ, తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**
సమీకృత కలెక్టరేట్ ఆవరణలో (ఐడివోసి) రెండవ అంతస్తులో ఈరోజు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంను హనుమ కొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం కలెక్టరేట్ ప్రాంగణంలో ఉండటం వలన అందరికీ అనుకూలంగా ఉంటుందన్నారు. డిఎంహెచ్ఓ నాయకత్వంలో ప్రోగ్రాం అధికారులు ,సిబ్బంది అందరూ సమిష్టిగా పనిచేస్తూ ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించడానికి కృషి చేయాలన్నారు.అలాగే అన్ని విభాగాలని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య ,డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ విజయకుమార్ , అడిషనల్ డిఎంహెచ్వో డాక్టర్ మదన్మోహన్రావు, పిఓడిటి డాక్టర్ కె.లలితాదేవి, జిల్లా టీబి నియంత్రణాధికారి డాక్టర్ హిమబిందు ,ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ అహ్మద్,అడ్మినిస్ట్రేటివ్ అధికారి శ్రీ కె రాజేష్ కుమార్, జిల్లా మాస్ మీడియా అధికారి వి.అశోక్ రెడ్డి, గణాంక అధికారి, ప్రసన్నకుమార్ సూపర్డెంట్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అవగాహన కలిగించాలి




**హనుమకొండ, తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**
వినికిడి సమస్యల నివారణ నియంత్రణ కోసం జాతీయ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని ఈ కార్యక్రమం ఎన్సిడి కార్యక్రమానికి అనుసంధానం చేయబడిందని హనుమకొండ డిఎంహెచ్వో డాక్టర్ ఏ అప్పయ్య తెలియజేశారు.మార్చి 3న ప్రపంచ వినికిడి దినోత్సవం సందర్భంగా లష్కర్ సింగారం పట్టణ ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసినటువంటి సమావేశంలో ఆయన పాల్గొన్నారు.డబ్ల్యూహెచ్వో థీమ్ ప్రపంచ వినికిడి దినోత్సవం 2025'మారుతున్న మనస్తత్వాలు: మిమ్మల్ని మీరు శక్తివంతం చేసుకోండి. చెవి వినికిడి సంరక్షణను అందరికీ ఒక వాస్తవికతను అందించండి.డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ వినికిడి లోపాన్ని నివారించడానికి అందుకు గల కారణాల గురించి ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. పంచేంద్రియాలలో చెవులు కూడా ఒక ముఖ్యమైనటువంటి జ్ఞానాంగమని వీటిని కాపాడుకోవాలని అన్నారు. హెడ్ఫోన్ల వినియోగం, సురక్షిత శ్రవణంపై , అలాగే చెవిలకు ఇన్ఫెక్షన్ జరిగినప్పుడు అశ్రద్ధ చేయకుండా వైద్యాధికారిని సంప్రదించాలని అలాగే మొబైల్ వినియోగం కూడా అవసరం ఉన్నవరకువాడుకోవాలన్నారు.ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ అహ్మద్ మాట్లాడుతూ వినికిడి సమస్య ఒక ఆరోగ్య సమస్య మాత్రమేనని సమస్య ఉన్న వారిని ఎగతాళి చేయడం , వివక్ష చూపడం సరికాదన్నారు. ఈ సమావేశంలో ఎన్సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఇక్తెదర్ అహ్మద్ వైద్యాధికారి డాక్టర్ హైదర్, జిల్లా మాస్ మీడియా అధికారి వి అశోక్ రెడ్డి, సోషల్ వర్కర్ నరేష్ హెచ్ ఇ ఓ శ్రీనివాసరెడ్డి, హెల్త్ సూపర్వైజర్ బాబు శ్రీనివాస్ ఏఎన్ఎంలు , ఆశాలు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థను కాపాడుకుంటాం

**భూపాలపల్లి, తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**
బాతాల రాజన్న భవన్ తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో టిఎస్యుఎస్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య మాట్లాడుతూ సింగరేణిలో మూతపడనున్న నాలుగు అండర్ గ్రౌండ్ గనులు ప్రస్తుతానికి 34,బొగ్గు బ్లాకుల్లో 18, భూగర్భగనులు 16, ఓపెన్ కాస్ట్ గనులు ఉన్నాయి ఈ ఏడాది నాలుగు భూగర్భ ఒక ఉపరితల గనిమూత పడనున్నాయి సింగరేణిలో 2037 సం.నాటికి మూతబడును 21 గనులు సింగరేణిలో మూతబడుతున్న బొగ్గు గనులు రాబోయే 17 ఏళ్లలో సింగరేణి భూగర్భ గనుల సంఖ్య 19 కి తగ్గిపోయే అవకాశం ఉంది. తెలంగాణ ఉద్యమ సమయంలో గత పాలకులు రాష్ట్ర ఆకాంక్ష నెరవేరిన అనంతరం ఉత్తర తెలంగాణకు కొంగుబంగారమైన సింగరేణి సంస్థను కాపాడుకుంటాం సీమాంధ్ర పాలకుల కబంధ అస్త్రాల నుండి కాపాడుకుంటాం నూతన అండర్ గ్రౌండ్ గానులు తవ్వి రెండు లక్షల నిరుద్యోగ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ప్రభాహాల్ పలికారు రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరాలు కావలసినప్పటికీ టిఆర్ఎస్ ప్రభుత్వంలో సింగరేణిలో ఒక్క నూతన గని కూడా తవ్వలే కాంగ్రెస్ పార్టీ నాయకులు మొన్న జరిగిన అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికలలో గత ప్రభుత్వం కార్మికుల హక్కులను కాల రాసింది సింగరేణిలో నూతన గనులు రావాలంటే కార్మిక హక్కులు అమలు కావాలంటే సింగరేణి కార్మిక వర్గం కాంగ్రెస్కు ఓటు వేసి గెలిపించండి సింగరేణికి పూర్వ వైభవం తీసుకొస్తామని ముసలి కన్నీరు కార్చారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలల కాలంగడుస్తుంది ఇప్పటివరకు కార్మికులకు వారిచ్చిన అమీలు ఏ ఒక్కటి కూడా అమలుకు నోచుకోలేదు 2014 నాటికి కార్మికుల సంఖ్య 63 వేల పైచిలుకు ఉండే ప్రస్తుతం వారి సంఖ్య 42 వేలకు పడిపోయింది 48 గనులు ఉండే ప్రస్తుతానికి 36 గనులు నడుస్తున్నాయి దాదాపు 12 గనులు మూతపడ్డాయి. 2000, సం.లో ఎన్నికల ప్రక్రియ తీసుకొచ్చి కార్మిక సంఘాల ఐక్యతను దెబ్బ కొట్టి కార్మిక పోరాట స్ఫూర్తిని నీరు కర్చారు సింగరేణిలో అనేక పోరాటాలు త్యాగాలు చేసి సాధించుకున్న అనేక హక్కులను సింగరేణిలో గుర్తింపు కబడ్డ సంఘాలు తమ ఆర్థిక ప్రయోజనాల కోసం కంపెనీకి తాకట్టు పెట్టి కోట్ల రూపాయలు కూడా పెట్టుకుంటున్నారు.సింగరేణి పరిరక్షించుకోవాలి కార్మిక హక్కులు కాపాడుకోవాలంటే సింగరేణిలో ప్రత్యేక ఐక్య పోరాటాలు అవసరమని ఆ పోరాటాలకు కార్మిక సంఘాలు కార్మిక వర్గం సిద్ధంగా ఉండాలని గట్టయ్య మాట్లాడారుఈ కార్యక్రమంలో టిఎస్యుఎస్ కార్మిక సంఘం నాయకులు దాసరి జనార్ధన్, కాసర్ల ప్రసాదరెడ్డి, నామల శ్రీనివాస్, రాళ్ల బండి బాబు, ఈ రెంటి శ్రీధర్, జయశంకర్, ఎండి సాజిత్, నరసింహారెడ్డి, సలీం పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం కోసం పేదల ఎదురుచూపు?

**-ఎప్పుడూ వస్తాయి'ఎప్పుడు ఇస్తారు?**
**- కేవలం పది షాపులకే వచ్చాయి : ఇంచార్జీ తహశీల్దార్!**








**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**
ఖమ్మం జిల్లా, సత్తుపల్లి మండల పరిధిలోని తుంబూరు గ్రామంలో రేషన్ బియ్యం కోసం పేదలు గత మూడు రోజులుగా ఎదురు చూస్తున్నారు.ఒక్కరికీ నెలకు ప్రభుత్వం ఇచ్చే ఆరు కేజీలు బియ్యం సరిపడక ప్రైవేట్ మార్కెట్లో కిలో 50 నుండి 70 రూపాయల వరకు వెచ్చించి కొనుగోలు చేసే శక్తి లేక మరికొందరు అర్ధాకలితో పస్తులుంటున్నారని తెలుస్తోంది.ఎప్పుడు వస్తాయి ఎప్పుడు ఇస్తారు అట్టి విషయమై సోమవారం స్థానిక చౌక దుకాణ డీలర్ ను సంప్రదించడానికి రేషన్ దుకాణం వద్దకు సాయంకాలం 4:45 కు వెళ్లి 6:15 వరకు వేచి ఉన్న సదరు డీలర్ లేక పోవడం,దుకాణం తెరవక పోవడం, ఫోన్ కాల్ ఎన్ని సార్లు చేసినా లిఫ్ట్ చేయని దుస్థితి. కనీసం రేషన్ బియ్యం ఎప్పుడు వస్థాయో దుకాణం వద్ద నోటీస్ బోర్డ్లో కూడ పొందుపరచలేదు.
దీంతో మండల ఇంచార్జ్ తహశీల్దార్ శివకుమార్ కు ఫోన్ ద్వారా విషయం తెలిపి అడగగా కేవలం మండలంలో పది రేషన్ దుకాణాలకు మాత్రమే సివిల్ సప్లై నుండి బియ్యం సరఫరా అయ్యాయని మరో వారం రోజులలో మిగిలిన దుకాణాలకు సరఫరా అయ్యే అవకాశం వుందని తెలిపారు. బియ్యం సివిల్ సప్లై నుండి గ్రామానికి చేరాక సదరు డీలర్ బాధ్యత రాహిత్యంగా వ్యవహరిస్తే తెలపాలని అట్టి డీలర్ను మందలిస్తామని, ప్రజలకు ఎల్లప్పుడూ రెవిన్యూ అధికారులు అందుబాటులో వుంటామని శివకుమార్ తెలిపారు.

# రమజాన్ ప్రత్యేక సంచికను ఆవిష్కరించిన మంత్రి తుమ్మల



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు :**
రమజాన్ ఉపవాసాల పరమార్ధమేమిటి? సహెరీ, ఇఫ్తార్ శుభాల సంగతులు, రమజాన్ మనలో ఎలాంటి మార్పు కోరుతుంది తదితర విశేషాల సమాహారంతో గీటురాయి వారపత్రిక ముద్రించిన రమజాన్ ప్రత్యక సంచికను రాష్ట్ర వ్యవసాయ శాఖ , మార్కెటింగ్ మరియు చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతు రమజాన్ పండగ మతసామరస్యానికి సోదర భావానికి ప్రతికని ఈ పండగను ముస్లింలందరూ జాతియా పండుగలా ముస్లిమేతరులతో కలిసి జరుపుకుం టారని అన్నారు. ఈ సందర్భంగా ముస్లింలందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ తమ ప్రభుత్వం ఎల్లప్పుడు మైనార్టీలకు అండగా ఉంటుందన్నారు. అనంతరం జమాతే ఇస్లామి హింద్ రాష్ట్ర సలహా మండలి సభ్యులు సాధిక్ అహ్మద్, రాష్ట్ర మాజీ కార్యదర్శి ముహమ్మద్ ఇల్యాస్, జిల్లా అధ్యక్షులు జైనుల్ పాషా, నాగరిక వికాస్ కేంద్రం మేనేజింగ్ కమిటీ అధ్యక్షులు అబ్దుల్ ముజీబ్ రమజాన్ ప్రత్యక సంచిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు అనంతరం సాధిక్ అహ్మద్ మాట్లాడుతూ రమజాన్ ఉపవాసాలు మనిషిలో ఎలాంటి మార్పు తీసుకొస్తాయో ఇందులోని వ్యాసాలు చక్కటి స్ఫూర్తినింపుతాయని ఆయన అన్నారు. ఇస్లామ్ పట్ల అపోహలు, అపార్థాలను తొలగించి నాలుగు దశాబ్దాలుగా గీటురాయి పత్రిక భిన్న వర్గాలకు వారధిగా నిలుస్తోందని ఆయన అన్నారు. ఈ పత్రికను ప్రజల్లోకి తీసుకెళ్లి రమజాన్ విశిష్టత గురించి తెలియజేయాలని ఆయన చెప్పారు. పవిత్ర రమజాన్ నెల విశిష్టతపై రచయితలు చేసిన విశ్లేషణలు చక్కని అవగాహన కల్పిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ సమి, ఖిల్లా, ఇంద్రనగర్, ఇస్లాంపేట అధ్యక్షులు అబ్దుల్ మలిక్, నిజాముద్దీన్, అబ్దుస్ సుబూర్, సభ్యులు , ఫయాజ్,ఇంతియాజ్, షేక్ ఇలియాస్, అబ్దుల్ రజాక్, గౌస్, ఎజాజ్ అహ్మద్ ,యమ్. పి.జె జిల్లా అధ్యక్షులు షక్ ఖాసిం కార్యకర్తలు, తదతరులు పాల్గున్నారు.

# ఎస్హెచ్ఓకు ఫిర్యాదు చేసిన పార్టీ ప్రతినిధి బృందం



**వరంగల్ జిల్లా, తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**
అమరజీవి అసెంబ్లీ టైగర్ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు తాడిత పిడిత ప్రజల పక్షపాతి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ స్థాపించిన పార్టీ నుండి బహిష్కృతులైన వ్యక్తులు తమ బ్రతుకు దెరువు కోసం కామ్రేడ్ ఓంకార్ భీమిరెడ్డి నరసింహారెడ్డి పేర్లను వాడుతూ ఎంసిపిఐ పార్టీ పేరుతో చరిత్రను వక్రీకరించి అప్రతిష్ట పాలు చేయాలని చూస్తే ఊరుకోబోమని చట్టరీత్య చర్యలు తీసుకుంటామని ఎంసిపిఐ(యు) పోలిట్ బ్యూరో సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి హెచ్చరించారు. భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) – ఎంసిపిఐ(యు) ఉమ్మడి జిల్లా ప్రతినిధి బృందం ఎంసిపిఐ పేరుతో ఓంకార్ బిఎన్ రెడ్డిల చరిత్రను వాడుకుంటూ అప్రతిష్ట పాలు చేస్తున్న మోర్తాల చందర్ రావు సింగతి సాంబయ్య లింగంపల్లి శ్రీనివాసరెడ్డి మర్రెడ్డి వెంకట్ రెడ్డి పానుగంటి నర్సయ్య మరికొంతమందిపై స్థానిక మిల్స్ కాలనీ స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్హెచ్ఓ) వెంకటరత్నంకి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వల్లెపు ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ 1984 సంవత్సరంలో అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ స్థాపించిన ఎంసిపి కాలక్రమంలో ఎంసిపిఐ తదనం తరం ఎంసిపిఐ(యు)గా మార్పుచేంది ఎన్నికల నిబంధనవలి అనుసరించి రిజిస్ట్రేషన్ చేసుకొని అప్పటినుంచి ఇప్పటివరకు వర్గ సామాజిక సమస్యలపై ఉద్యమిస్తూ చట్టసభలో పోటీ చేస్తూ పార్టీ కార్యక్రమాన్ని అమలు చేస్తూ అమర జీవులు కామ్రేడ్ ఓంకార్ భీమిరెడ్డి నరసింహారెడ్డి చూపిన బాటలో అమరవీరుల త్యాగాల పునాదులపై దేశవ్యాప్తంగా పురోగమిస్తున్నదని ఈ క్రమంలో పార్టీ వ్యతిరేక కార్యాకలాపాలకు ఆర్థిక అరాచకత్వానికి పాల్పడినందున మోర్తాల చంద్రావు సింగతి సాంబయ్య లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి మర్రెడ్డి వెంకటరెడ్డి పానుగంటి నరసయ్య, మరికొంతమంది వివిధ సందర్భాల్లో పార్టీ నుంచి బహిష్కరించడం జరిగిందని అలాంటివారు ఈ మధ్యకాలంలో వరంగల్ పట్టణంలో పార్టీ పేరును మరియు వ్యవస్థాపకులు కామ్రేడ్ ఓంకార్ కామ్రేడ్ బి.యన్.రెడ్డి పేర్లను వాడుకుంటూ వారి స్వార్థపూరిత ప్రయోజనాల కోసం చరిత్రను వక్రీకరిస్తున్నారని ఇలాంటి చర్యలు చట్టరీత్య వ్యతిరేకమని ఇలాంటి పద్ధతులను తక్షణమే మానుకొని ఓంకార్ బి ఎన్ రెడ్డిల పేర్లను వారు స్థాపించిన పార్టీని వాడటం ఉపసంహరించుకోవాలని లేకపోతే తగిన పద్ధతులలో చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి వరంగల్ హనుమకొండ జిల్లా కార్యదర్శులు పెద్దారపు రమేష్ ఎన్ రెడ్డి హంసారెడ్డి రాష్ట్ర కమిటీ సభ్యులు నర్ర ప్రతాప్ గడ్డం నాగార్జున మాస్ సావిత్రి తదితరులు పాల్గొన్నారు.



# ఎండిన పంటలకు నష్ట పరిహారం ఇవ్వాలి

**జఫర్గడ్, తెలంగాణ ముచ్చట్లు:**
మండలంలో ఎండిన పంటలను పూర్తిస్థాయిలో సర్వే చేసి ఎకరానికిరూ 50వేల నష్ట పరిహారం చెల్లించాలని, అలాగే గోదావరి నీటితో చెరువులను, కుంటలను నింపి త్రాగు, సాగు నీరు అందించాలనీ సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గుండెబోయిన రాజు, జిల్లా కమిటి సభ్యులు రాపర్తి సోమయ్య, నాయకులు కాట సుధాకర్, సుధాకర్, శ్రీను, రాములు పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బందికి వైద్య పరిక్షలు




**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
పోలీస్ సిబ్బంది సంక్షేమ కార్యక్రమంలో భాగంగా సోమవారం నాగుపండి మల్టీ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ డాక్టర్ ప్రత్యూ ష ఆధ్వర్యంలో ఉచిత డెంటల్ వైద్య పరిక్షల శిభిరాన్ని నిర్వ హించామని ఏఆర్ ఏసీపీ నర్సయ్య తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొని వైద్య పరిక్షలు చేసుకున్నారని తెలిపారు. నిరంతరం పన వత్తిడిలో వుండే పోలీస్ సిబ్బంది శ్రేయస్సు కోసమే ఉచిత వైద్య శిబిరంను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ ఐ అప్పలనాయుడు పాల్గొన్నారు.

# ఆన్ లైన్ ద్వారా మధ్యాహ్న భోజన చెల్లింపులకు చర్యలు

**- భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపెల్లి జిల్లాలో పైలట్ ప్రాజెక్టు అమలు**
**- మధ్యాహ్న భోజనం పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ**

**పెద్దపల్లి,తెలంగాణముచ్చట్లు న్యూస్ :**
ఆన్లైన్ ద్వారా మధ్యాహ్న భోజన చెల్లింపులకు చర్యలు తీసుకుంటున్నామని విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి విద్యాశాఖ కార్య దర్శి యోగితారాణ, విద్యాశాఖ సంచాలకుల నరసింహారెడ్డితో కలిసి మధ్యాహ్న భోజన పథకం బిల్లుల చెల్లింపు పై జిల్లా కలెక్టర్లు విద్యాశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ మాట్లాడుతూ ట్రెజరీ ద్వారా మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపు ప్రక్రియ ఆలస్యం అవుతుందని, నేరుగా ఆన్లైన్ నుంచే మధ్యాహ్న భోజనం బిల్లులు చెల్లించేందుకు గల అవకాశాల ను విద్యాశాఖ పరిశీలిస్తుందని అన్నారు. రాష్ట్రంలో ముందస్తుగా భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద ఆన్ లైన్ బిల్లులో చెల్లింపు ప్రారంభిస్తు న్నామని ఆమె తెలిపారు.భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి జిల్లాలలో ముందుగా ఒక మండలాన్ని ఎంపిక చేసుకుని, నెలరోజుల పాటు ఆ మండలం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన బిల్లులను ఆన్ లైన్ ద్వారా త్వరితగతిన చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. పైలెట్ ప్రాజెక్టు నుంచి వచ్చే ఫలితాల ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా ఆన్లైన్ చెల్లింపులు జరపడానికి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


# సూపర్ సిక్స్ సగం మందికి కట్..!

**విజయవాడ, తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**
ఏపీలో ఎన్నికలకు ముందు కూటమి నాయకులు సూపర్ సిక్స్ పథకాలపై విపరీతంగా ప్రచారం చేశారు. ఏపీ భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తామని వ్యాఖ్యానించారు. కూటమినేతల మాటలు నమ్మిన ప్రజలు తమ ఓట్లు వేసి గెలిపించారు. అప్పటిదాకా అధికారంలో ఉన్న వైసీపీని ప్రతిపక్షంలోకి కూడా పంపించకుండా ఏకపక్ష తీర్పు ఇచ్చారు. 11 స్థానాలకే వైసీపీని పరిమితం చేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్ సిక్స్ పథకాల అమలు వెంటనే జరిగిపోతుందని ప్రజలు భావించారు. కానీ ఇంతవరకు ఆ దిశగా అడుగులు వేయలేదు. మరోవైపు కేంద్రంలో టిడిపి, జనసేన ఎంపీలు కీలకంగా ఉన్న నేపథ్యంలో ఏపీకి గత బడ్జెట్లో వరాలు కురిసాయి. అమరావతి రాజధాని నిర్మాణానికి కేంద్రం నిధులు కేటాయించింది.. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేట్ పరం కాకుండా ఆగిపోయింది. ఇవి రెండు కూటమి ప్రభుత్వానికి కాస్త ఉపశమనం కలిగించాయి. ఇక ఇటీవలి బడ్జెట్లో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలకు నిధులు కేటాయించింది. నిధుల కేటాయింపును కూటమి ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంది. ప్రజల సంక్షేమమే తనకు పరమావధి అని వ్యాఖ్యానించింది. కానీ కేటాయింపులు లెక్కల విషయంలో మాత్రం కూటమి ప్రభుత్వం సమర్థించుకోలేకపోతోంది. ఇక ఇదే క్రమంలో వైసీపీ నేతలు సోషల్ మీడియాలో కూటమి ప్రభుత్వాన్ని లెక్కలతో విమర్శిస్తున్నారు. అందులో ఒక వీడియో ఆలోచింపజేస్తున్నది.ట్విట్టర్లో పవర్ రేంజర్ ట్రోల్స్ అనే ఐడీలో ఒక వీడియో తెగ సందడి చేస్తోంది.. దానికి " కూటమిని నమ్ముకున్న వాళ్ళ ముఖచిత్రం ఏమిటో" అనే ట్యాగ్ లైన్ను జత చేశారు. ఆ వీడియోలో ఓ వ్యక్తి ఏపీ ప్రభుత్వం కేటాయించిన బడ్జెట్ ను లెక్కలతో సహా విమర్శిస్తున్నాడు. " ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బడికి వెళ్లే విద్యార్థులు 87, 42,000 మంది. ఇందులో 2,42,000 మందిని అనర్హులుగా ప్రకటిస్తే..



85 లక్షల మందికి అమ్మఒడి ఇవ్వాల్సి ఉంటుంది. వీరందరికీ అమ్మ ఒడికిగానూ ?15000 చొప్పున ప్రతి ఏడాది ?12, 750 కోట్ల పైచిలుకు డబ్బులు ఇవ్వాల్సి ఉంటుంది. వీటి కోసం ప్రభుత్వం ?9,400 కోట్ల బడ్జెట్ మాత్రమే కేటాయించింది. ఇక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 54 లక్షల మంది రైతులు ఉన్నారు. వీరందరికీ ఏటా 20వేల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తే.. ?10,800 కోట్లు ప్రభుత్వం చెల్లించాల్సి ఉంటుంది. కానీ ప్రభుత్వం కేటాయించిన బడ్జెట్ ?6,300 కోట్లు.. ఇక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కోటి 53 లక్షల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. ఇందులో 23 లక్షల కనెక్షన్లను పక్కనపెట్టినా కోటి 30 లక్షల
కనెక్షన్లకు.. వీటికి ప్రభుత్వం ఇచ్చే నగదు ఏటా ?3,500 కోట్లు. కానీ అలాట్ చేసిన బడ్జెట్ ?2,600 కోట్లు. ఇలా కోతలు పెట్టుకుంటూ పోతే.. సూపర్ సిక్స్ పథకాల అమలులో ప్రభుత్వా నికి ఉన్న చిత్తశుద్ధి ఏమిటి? జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఇలా జరగలేదు కదా? జగన్మోహన్ రెడ్డి పరిపాలించిన ఐదు సంవత్సరాల కాలంలో రెండున్నర సంవత్సరాలు కరోనాకే పోయింది కదా. అయినప్పటికీ పథకాల అమలు నిలిపివేయలేదు కదా. మిగతా రెండున్నర సంవత్సరాల కాలంలోనూ బ్రహ్మాండంగానే పథకాలు అమలు చేశారు కదా. మరి ఇప్పుడు ఏమైంది? కరోనా రాలేదు.. లక్షల కోట్లు అప్పులు చేస్తున్నారు. ఇవన్నీ ఎక్కడికి పోతున్నాయి. బడ్జెట్లో కోతలు పెడుతున్నారని" ఆ వీడియోలో వ్యక్తి ప్రశ్నించారు. దీనిని వైసిపి అనుకూల సోషల్ మీడియా గ్రూపులో తెగ ప్రచారం చేస్తున్నాయి. మరి దీనిపై టిడిపి నాయకులు ఏ విధమైన కౌంటర్ ఇస్తారో వేచి చూడాల్సి ఉంది.?

# ఎఫ్ టీఎల్ నిర్ధారణ కోసం కమిటీ



**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**
చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూముల పరిరక్షణే లక్ష్యంగా ఏర్పడిన హైడ్రా.. అక్రమార్కుల పాలిట సింహస్వప్నంగా మారింది. అయితే.. హైడ్రాను బూచిలా చూపి.. కొంత మంది కొత్త దందాలు మొదలుపెట్టారు. ప్రస్తుతం సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ పెద్ద చెరువు ఎఫ్టీఎల్ విషయంలో అయోమయం నెలకొనగా.. దాన్నే ఆసరాగా చేసుకుని అమాయకులను మరింత భయపెట్టి అందినకాడికి దండుకుంటున్నారు. అమీన్‌పూర్ చెరువు ఎఫ్టీఎల్ సరిహద్దుల నిర్ధారణ పేరుతో జరుగుతున్న దందాలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్ద చెరువు ముంపు బాధితుల జేఏసీ పేరుతో.. కొంతమంది దందాలకు పాల్పడుతున్నారని.. రసీదులు, వాట్సాప్ మెస్సెజ్‌ల ఆధారాలతో సహా స్థానికుల నుంచి వచ్చిన ఫిర్యాదులను తీవ్రంగా పరిగణించిన రంగనాథ్.. సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. పెద్ద చెరువు ఎఫ్టీఎల్ నిర్ధారణపై హైడ్రా చేస్తున్న కసరత్తును ఆసరాగా తీసుకుని.. ఎవరైనా దందాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని రంగనాథ్ వార్నింగ్ ఇచ్చారు.నీట మునిగిన లే ఔట్ ప్లాట్లను కాపాడేందుకు ఖర్చు అవుతుందని ఎవరైనా దందాలు చేస్తే వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దందాలకు పాల్పడుతున్న వారిపై పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని బాధితులకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ సూచించారు. అలాంటి వారిపై హైడ్రా నుంచి కూడా కేసులు పెట్టాలని అధికారులను రంగనాథ్ ఆదేశించారు.
అమీన్‌పూర్ చెరువులో నీట మునిగిన ప్లాట్ల యజమానులు ఎవరినీ ఆశ్రయించాల్సిన పని లేదని రంగనాథ్ స్పష్టం చేశారు.దాదాపు 95 ఎకరాలుండే చెరువు.. 450 ఎకరాలకు ఎలా విస్తరించిందనే విషయంపై హైడ్రా లోతైన విశ్లేషణ చేస్తోందని రంగనాథ్ తెలిపారు. ఈ విషయం ప్రభుత్వం దృష్టిలో కూడా ఉందని పేర్కొన్నారు. గ్రామ రికార్డులు, సర్వే ఆఫ్ ఇండియా, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ ఇమేజీలతో సరిపోల్చడమే కాకుండా సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించి ఎఫ్టీఎల్ నిర్ధారించనున్నట్టు రంగనాథ్ తెలిపారు.
అమీన్‌పూర్ చెరువు లో నీట మునిగిన ప్లాట్ల యజమా నులు ఎవరినీ ఆశ్రయించాల్సిన పని లేదని ఈ సందర్భంగా కమిషనర్ స్పష్టం చేశారు. దాదాపు 95 ఎకరాలుండే చెరువు 450 ఎకరాలకు ఎలా విస్తరించిందనే విషయమై హైడ్రా లోతైన విశ్లేషణ చేస్తోందని... ఈ విషయం ప్రభుత్వం దృష్టిలో కూడా ఉందన్నారు. గ్రామ రికార్డులు, సర్వే ఆఫ్ ఇండియా, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ ఇమేజీలతో సరిపోల్చడమే కాకుండా సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించి ఎఫ్‌టీఎల్ నిర్ధారణ పూర్తి చేస్తామని కమిషనర్ చెప్పారు.జేఎన్‌టీయూ, ఐఐటీ కళాశాలలకు చెందిన వారి భాగస్వామ్యంతో ఒక కమిటీని వేసి ఎఫ్‌టీఎల్ నిర్ధారణ జరుగుతుందన్నారు. రెండు, మూడు నెలల్లోనే ఈ ప్రక్రియ పూర్తి అవుతుందన్నారు. నిష్పక్షపాతంగా... ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా అమీన్‌పూర్ చెరువు ఎఫ్‌టీఎల్( ఫుల్ ట్యాంక్ లెవెల్) నిర్ధారణ జరుగుతుందని.. అప్పటి వరకూ ఓపిక పట్టాలని సూచించారు.నీట మునిగిన లే ఔట్ల ప్లాట్లను కాపాడేందుకు ఖర్చు అవుతుందని ఎవరైనా దందాలు చేస్తే వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అమీన్‌పూర్ పెద్ద చెరువు ముంపు బాధితుల – జేఏసీలో సభ్యులు కావాలంటే రూ. వేయి చెల్లించాలని.. తర్వాత గజానికి రూ. 500లు చొప్పున చెల్లిస్తే ప్రభుత్వ శాఖలలో సర్దుబాట్లు చేయాల్సి ఉంటుందని చెబుతూ వసూళ్లకు పాల్పడుతున్నారని పలువురు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. అమీన్‌పూర్ పెద్ద చెరువు ముంపు బాధితుల – జేఏసీ ఛైర్మన్ గా పరిచయం చేసుకుంటూ.. ఏకంగా ఒక రసీదు పుస్తకాన్ని ప్రచురించి.. చిరునామా (నందూరి) సత్యనారాయణ ఈ దందాలకు పాల్పడుతున్నారని బాధితులు వాపోయారు. జేఎన్‌టీయూ, ఐఐటీ కాలేజీలకు చెందిన వారి భాగస్వామ్యంతో ఒక కమిటీని వేసి ఎఫ్టీఎల్ నిర్ధారణ జరుగుతుందని రంగనాథ్ తెలిపారు. రెండు, మూడు నెలల్లోనే ఈ ప్రక్రియ పూర్తవుతుందని చెప్పుకొచ్చారు. నిష్పక్షపాతంగా ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా అమీన్‌పూర్ చెరువు ఎఫ్టీఎల్ నిర్ధారణ జరుగుతుందని.. అప్పటి వరకూ ఓపిక పట్టాలని స్థానికులకు రంగనాథ్ సూచించారు.

# 3 లక్షల కోట్లతో బడ్జెట్?

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**
ఈనెల 3వ వారంలో తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో బడ్జెట్ రూపకల్పనపై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. ఇప్పటికే ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క శాఖల వారీగా సమావేశాలు నిర్వహించి.. ప్రతిపాదనలు స్వీకరించారు. ఏ శాఖలో ఎలాంటి పథకాలు ఉన్నాయి.. నిధులు ఎంత అవసరం.. వంటి అంశాలపై ఓ అంచనాకు వచ్చారు.ఈసారి రాబడులపై భారీ ఆశలు ఉన్నాయని ఆర్థిక శాఖ అధికారులు చెబుతున్నారు. అదే సమయంలో ఆదాయ లోటు వస్తే పరిస్థితి ఏంటనే అంశంపై చర్చలు జరుగుతున్నాయి. ప్రస్తుత



ఆర్థిక సంవత్సరంలో అనుకున్నంత మేర ఆదాయం రాలేదు. దీంతో వచ్చే ఏడాదికి సంబంధించి అంచనాలపై ప్రభుత్వం తర్జనభర్జన పడుతోంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.2.91 లక్షల కోట్లతో తెలంగాణ బడ్జెట్ను ప్రవేశపెట్టారు. ఈసారి రూ.3 లక్షల కోట్ల పైనే ఉండొచ్చని తెలుస్తోంది.?ఈ వారంలో దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. అటు ఏపీ బడ్జెట్‌ను రూ.3.22 లక్షల కోట్లతో ప్రవేశపెట్టింది కూటమి ప్రభుత్వం. దాదాపు తెలంగాణ బడ్జెట్ కూడా అదే స్థాయిలో ఉండొచ్చని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు.ఈ ఆర్థిక సంవత్సరంలో కేంద్రం నుంచి రావాల్సిన నిధులు కూడా ఆశించిన స్థాయిలో రాలేదు. దాదాపు రూ.13 వేల కోట్లు సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీముల నుంచి రావాల్సి ఉండగా.. ఇప్పటి వరకు రూ.6 వేల కోట్లు కూడా రాలేదని అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలపై పన్నుల భారం వేయకుండా.. ఆదాయం పెంచుకునే మార్గాలను ప్రభుత్వం అన్వేషిస్తోంది.నాన్ టాక్స్ రెవెన్యూ పెంచుకు నేందుకు ప్రభుత్వం తాజాగా.. ఎల్ఆర్ఎస్ ప్రక్రియను వేగవంతం చేసింది.? దీని ద్వారా ఆదాయాన్ని సమకూర్చుకోవాలని భావిస్తోంది. అటు కేంద్రం నుంచి కేవలం పన్నుల వాటా, ప్రాయోజిత పథకాల నిధులు, ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్లు తప్ప వేరే అవకాశం కనిపించడం లేదు. మరోవైపు కేంద్రం కూడా ఈసారి బడ్జెట్‌ను గతం కంటే రూ.2.5 లక్షల కోట్లు మాత్రమే పెంచింది. ఈ నేపథ్యంలో తెలంగాణ బడ్జెట్ ఎలా ఉండబోతోందనే ఆసక్తి నెలకొంది.?

# ప్రజల చేతిలోనే ఆరువేల కోట్లు

**ముంబై,తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**
నకిలీ కరెన్సీ, అసాంఘిక శక్తుల చేతుల్లో భారీగా నగదు నేపథ్యంలో కేంద్రం 2000 రూ.500, రూ.1000 నోట్లు రద్దు చేసింది. వాటి స్థానంలో కొత్తగా రూ.2 వేల నోట్లు ముద్రించింది. అయితే ఈ నోట్లు కూడా అక్రమాలకు కారణం అవుతుండడం, బ్లాక్ చేస్తుండడంతో 2023, మే 19న రూ.2 వేల నోట్లు ఉప సంహరించుకుంటున్నట్లు కేంద్రం ప్రకటించింది. ఈ నోట్లు ఉన్నవారు బ్యాంకులో డిపాజిట్ చేయాలని తెలిపింది. ఆర్‌బీఐ లెక్కల ప్రకారం ఇప్పటికీ రూ.2 వేల నోట్లు ప్రజల వద్ద ఉన్నాయి. మొత్తం రూ. 3.56 లక్షల కోట్ల విలువైన రూ. 2,000 నోట్లలో 98.18% (అంటే దాదాపు రూ. 3.49 లక్షల కోట్లు) బ్యాంకింగ్ వ్యవస్థకు తిరిగి వచ్చాయి. అయితే, ఇంకా ప్రజల వద్ద రూ. 6,471 కోట్ల విలువైన రూ. 2 వేల నోట్లు ఉన్నాయని ఆర్‌బీఐ తెలిపింది. మొత్తం విలువ (మే 19, 2023 నాటికి): రూ. 3.56 లక్షల కోట్లు తిరిగి వచ్చిన విలువ (మార్చి 1, 2025 నాటికి): రూ. 3.49 లక్షల కోట్లు (98.18%) ప్రజల వద్ద మిగిలిన విలువ: రూ. 6,471 కోట్లు
ఈ రూ. 2వేల నోట్లు ఇప్పటికీ చట్టబద్ధమైన కరెన్సీగా (లీగల్ టెండర్) కొనసాగుతున్నాయి. అంటే, వీటిని లావాదేవీల కోసం ఉపయోగించవచ్చు లేదా బ్యాంకుల్లో జమ చేయవచ్చు. ప్రజలు ఈ నోట్లను ఆర్‌బీఐ 19 ఇష్యూ ఆఫీసులలో జమ చేయవచ్చు లేదా ఇండియా పోస్ట్ ద్వారా ఆర్‌బీఐ ఆఫీసులకు పంపి తమ బ్యాంక్ ఖాతాల్లో జమ చేయించుకోవచ్చు.రూ.2 వేల నోట్లు ఉప సంహరణ తర్వాత నోట్ల మార్పిడి లేదా డిపాజిట్‌కు ప్రజలకు 2023 సెప్టెంబర్ 30 వరకు అవకాశం కల్పించింది. తర్వాత అక్టోబర్ 7 వరకు గడవు పొడిగించింది. ఆ తర్వాత ఆర్బీఐ ప్రాంతీయ కార్యాలయాల్లో మాత్రమే నోట్లు స్వీకరిస్తున్నారు. ఇప్పటి వరకు 98.18 శాతం నోట్లు బ్యాంకులకు చేరినట్లు ఆర్‌బీఐ తెలిపింది. ఇప్పటికీ నోట్లు ఉన్నవారు రిజర్వు బ్యాంకు రీజినల్ ఆఫీజుల్లో లేదా పోస్టల్ డిపార్ట్‌మెంట్ ద్వారా ఆయా కార్యాలయాలకు పంపాలని పేర్కొంది. హైదరాబాద్, అహ్మదాబాద్, బెంగళూరు, బేల్పుర్, భోపాల్, భువనేశ్వర్, ఛండీగడ్, చెన్నై, గౌహటి, జైపూర్, జమ్మూ, కాన్‌పూర్, కోల్‌కతా, లఖన్‌పూర్, ముంబై, నాగ్‌పూర్, ఢిల్లీ, పాట్నా, తిరువనంతపురంలోని ఆర్బీ ప్రాంతీయ కార్యాలయాల్లో డిపాజిట్ చేయవచ్చు.

# నీటి సమస్యలకు జలమండలి చెక్



**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**
హైదరాబాద్ నగరంలో సమ్మర్ టెన్షన్ మొదలైంది. ఎండా కాలం వచ్చిందంటే చాలా ప్రాంతాల్లో నీటి కొరత ఏర్పడుతుంది. గతేడాది ట్యాంకర్లతో కొందరు నీటికి తెప్పించుకున్నారు. ఈ ఏడాది కూడా పలు ప్రాంతాల్లో భూగర్భ జలాలు అడుగంటి పోయాయి. ఇప్పుడే ట్యాంకర్లతో నీటిని తెప్పించుకున్నారు. కొందరు అధిక డబ్బులు చెల్లించి మరీ ట్యాంకర్లతో నీటిని తెప్పించుకుంటున్నారు. అయినా కొన్ని ప్రాంతాల్లో నీటి కొరత ఉంటుంది. బస్తీల్లో అయితే నీటి సమస్య మరింత ఎక్కువగా ఉంటోంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ జలమండలి అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు.ఉస్మాన్‌సాగర్ నుంచి హైదరాబాద్ నగరానికి నీటిని తరలించేందుకు ప్రస్తుతం ఉన్న కాండ్యూట్‌కు సమాంతరంగా మరో పైపులైను ఏర్పాటుకు రెడీ అయ్యారు. హైదరాబాద్ నగరంలో తాగునీటి అవసరాలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఉస్మాన్‌సాగర్ నుంచి అదనంగా నీటిని తీసుకునేందుకు వీలుగా సమాంతరంగా కొత్త పైపులైన్‌ను ప్రతిపాదించారు. దాదాపు 14.5 కిలోమీటర్ల పొడవున కొత్త పైపులైన్ వేయడానికి జలమండలి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. సుమారు వందేళ్ల క్రితం ఉస్మాన్‌సాగర్ నుంచి రోజుకు 25 ఎంజీడీల నీటిని తరలించే సామర్థ్యంతో పాత కాండ్యూట్‌ను నిర్మించారు. అప్పటి నుంచి నగర అవసరాలకు కాండ్యూట్ ద్వారా నీటిని తరలిస్తున్నారు. ముందుగా ఆసిఫ్‌నగర్ ఫిల్టర్ బెడ్స్‌కు నీరు చేరుతుంది. అక్కడ జలాలు ఫిల్టర్ చేసి ఆ తర్వాత నగరంలో వివిధ ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారు.కాండ్యూట్ పాతది కావడంతోపాటు దానికి లీకేజీలు భారీగా ఏర్పడ్డాయి. ప్రస్తుతం జలమండలి కాండ్యూట్‌కు మరమ్మతులు చేస్తోంది. రిపేర్లు పూర్తయి లీకేజీలను అరికడితే అదనంగా మరో రెండు ఎంజీడీల నీరు నగరవాసుల అవసరాలకు అందుబాటులోకి వస్తుంది. పాత కాండ్యూట్‌ను కొనసాగిస్తూనే.. కొత్తగా ఉస్మాన్‌సాగర్ నుంచి మరో పైపులైన్ అంశాన్ని మంచి అవకాశంగా జలమండలి భావిస్తోంది. కొత్తగా నిర్మించే పైపులైన్‌ను ఇప్పుడున్న సామర్థ్యంతోనే ఏర్పాటు చేయాలా.. సామర్థ్యం పెంచాలా? అంశంపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఉస్మాన్‌సాగర్ నుంచి గ్రావిటీ ద్వారా సరఫరా కానుండటంతో అతి తక్కువ వ్యయంతో హైదరాబాద్ నగరానికి నీరు అందుబాటులోకి రానుంది. ఇదే జరిగితే సమ్మర్‌లో నీటి కష్టాలు తీరనున్నాయి.

# ఏడాది తర్వాత మల్టీ స్పెషాల్టీ సేవలు

**వరంగల్ , తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**



వరంగల్‌లో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. వరంగల్ సెంట్రల్ జైలు స్థలంలో ఈ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణానికి పనులు ప్రారంభించారు. ఉత్తర తెలంగాణకు తలమానికంగా.. ఈ జిల్లాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో హాస్పిటల్ భవన నిర్మాణం పనులు జరుగుతున్నాయి. అయితే ఆసుపత్రిలో వైద్య సేవలు మరో ఏడాది తరువాతే అందుబాటులోకి రాన్నాయి. ప్రస్తుతం ఇంకా పనులు కొనసాగుతుండటం, నిర్మాణానికి ప్రభుత్వం నుంచి నిధుల విడుదలలో జాప్యం కారణంగా వైద్య సేవలు అందుబాటులోకి రావటానికి మరింత సమయం పట్టే ఛాన్సుందిగత బీఆర్ఎస్ ప్రభుత్వం 2021 జూన్‌లో 24 అంతస్తులతో ఆసుపత్రి నిర్మాణం ప్రారంభమైంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. మొదట రూపొందించిన ప్రతిపాదనలను సవరిస్తూ మరింత విస్తరిస్తూ రేవంత్ సర్కార్ పనులు చేపట్టింది. హాస్పిటల్ నిర్మాణ వ్యయాన్ని గత ప్రభుత్వం పెంచి చూపిందన్న కారణంతో ప్రస్తుత ప్రభుత్వం ఇటీవల విచారణ చేపట్టింది. అయితే ఉన్నతాధికారులు ఇప్పటికే రెండు సార్లు వచ్చి హాస్పిటల్ నిర్మాణం పరిశీలించడంతోపాటు, అక్కడే ఉన్నత స్థాయి సమీక్ష కూడా నిర్వహించారు. హాస్పిటల్ నిర్మాణానికి అప్పటి ప్రభుత్వం రూ.1,116 కోట్లను భవన నిర్మాణం, సర్వీసులు, మెడికల్ ఎక్యూప్‌మెంట్, ఇతర పనులకు నిధులను కేటాయించింది. 24 అంతస్తుల బిల్డింగ్‌కు గాను పన్నెండింటిలో 35 వైద్య విభాగాల ఓపీ, ఐపీ సేవల కోసం 2208 బెడ్లు, 500 మంది డాక్టర్లు, 1000 మంది స్టాఫ్ నర్సులు, మరో 1000 మంది పారా మెడికల్ వైద్య సిబ్బంది సేవలందించేలా ప్రత్యేక సదుపాయాలు కల్పించేందుకు సిద్ధమయ్యారు. గతేడాదిగా అంతకు ముందున్న వేగం హాస్పిటల్ నిర్మాణంలో కనిపించడం లేదని తేలింది. ప్రస్తుతం 24 అంతస్తుల భవన నిర్మాణం పూర్తవ్వగా, లోపల ఎమెర్జన్సీ సర్వీసులు, 12 అంతస్తుల్లోని బెడ్లకు ఆక్సిజన్, ఫైర్, సెంట్రల్ ఏసీ లైన్, కరెంట్, నీటిపైప్‌ల కనెక్షన్, క్యాన్సర్ విభాగానికి రేడియేషన్ థెరపీ కోసం స్పెషల్ బంకర్లు, ఆపరేషన్ థియేటర్ల నిర్మాణ పనులు పూర్తి చేస్తున్నారు. ఇవి పూర్తి కావటానికి మరో ఏడాది సమయం పడుతుందని ఆ తర్వాతే వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని చెబుతున్నారు.




# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

**నల్లగొండ, తెలంగాణముచ్చట్లు న్యూస్ :**
నకిరేకల్ శివారులో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై తాటికల్లు ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. తుమ్మల పెన్పహాడ్ గ్రామానికి చెందిన ప్రభు (26) మరో మహిళ మృతి చెందారు. సూర్యాపేట నుండి హైదరాబాదుకు బైక్ పై వెళ్తున్న వారిని గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. మృతదేహాలను నకిరేకల్ ప్రభుత్వ హాస్పటల్ మార్చురీకి తరలించిని పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటన మిస్టరీగా మారింది. మృతుడు ప్రభు కొంతకాలంగా భార్యతో గొడవలు పడుతున్నారు. ఈ క్రమంలో మరో మహిళతో రోడ్డు ప్రమాదంలో మరణించడం వెనుక మృతుడి తల్లి మంగమ్మ అనుమానాలు వ్యక్తం చేస్తోంది. రాత్రి 9 గంటల ప్రాంతంలో సూర్యాపేటలో దావత్ ఉందని బైక్పై వెళ్ళాడు. కిరేకల్ వైపు ఎందుకు వచ్చాడో కొడుకుతో పాటు మరణించిన మహిళ ఎవరో తెలియదని మంగమ్మ అంటోంది.

# అశ్వాపురంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటన..

**భద్రాద్రి కొత్తగూడెం, తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**
అశ్వాపురం మండలంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటించారు.. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న సీతారామ ప్రాజెక్ట్ వద్ద దుమ్ముగూడెం ఆనకట్ట ను ఆయన సందర్శించారు..అక్కడి నుండి బి.జీ కొత్తూరు వద్ద సీతారామ ప్రాజెక్ట్ పంప్ హౌస్ వద్దకు చేరుకుని అక్కడ జరుగుతున్న పనులను పర్యవేక్షించారు.. ఈ సంధర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ బి.జి కొత్తూరు పుంపు హౌస్ , పూసుగూడెం పంప్ హౌస్ మరియు కమలాపురం పంప్ హౌస్ నుండి ముందుగా గోదావరి జలాలను సాగర్ ఆయకట్టు రేపటి వరకు తరలించే విధముగా మోటర్ల ను వదిలామని ఆ తరవాత వైరా రిజర్వాయర్ కి పంపిస్తామని జూన్, జులై వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా లోని అన్ని చెరువులకు ఈ నీరును తరలించి సాగునీటి కి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని పనులు పూర్తి చేస్తామని, పనులు పై ఇంజినీరింగ్ అధికారులతో కలసి మాట్లాడమని.. రాబోయే నాలుగేళ్లలో ఈ సీతారామ ప్రాజెక్ట్ పూర్తి స్థాయిలో నిర్మాణం జరుగుతుందని ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయటం నా చిరకాల కోరిక అని అన్నారు.. ఈ కార్యక్రమంలో తుమ్మల తో పాటు స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు , అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఇరిగేషన్ శాఖ అధికారులు పాల్గొన్నారు..

# రామజపంతో మారుమోగిన ఆంజనేయ స్వామి ఆలయాలు

**జగిత్యాల, తెలంగాణ ముచ్చట్లున్యూస్ :**
జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం పరిధిలో ఆంజనేయ స్వామి ఆలయాలు శ్రీరామ నామ జపంతో మారుమోగాయి. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని 41 రోజుల ముందు మండల దీక్షను స్వాములు స్వీకరించారు. జిల్లా సరిహద్దు లో గల గండి హనుమాన్ ఆలయం కు జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, నిజామాబాదు, ఆదిలాబాద్ జిల్లా లకు చెందిన దీక్ష పరులు ఉదయం నుండి దీక్షలు చేపట్టారు. అటు మెట్ పల్లి పట్టణం లోని, కాశీ బాగ్, స్వయంభు హనుమాన్, అభయాస్త హనుమాన్ ఆలయాలు ఆంజనేయ స్వామి దీక్షాపరులతో కిటకిటలాడాయి. ఆలయాల అర్చకులు ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి దీక్షా స్వాములకు మాలాధారణ వేశారు. అనంతరం 41 రోజుల పాటు స్వాములు తీసుకోవలసిన నియమ నిబంధనలను వివరించారు. దీక్ష పరులతో ఆలయాలు భక్తి భావంతో పాటు కాషాయవర్ణంగా మారాయి.

# భవిష్యత్ తరాలతోనే భావిభారతం

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**
మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం కన్న కలలను నిజం చేయాలంటే నేటి విద్యార్థులు భవిష్యత్ పారిశ్రామిక వేత్తలు, రాజకీయ నాయకులు, ప్రముఖ వ్యక్తులుగా మారాలని మాజీ ఎమ్మెల్యే, లీడ్ ఇండియా అధినేత కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు. సిద్దిపేట జిల్లా కుకునూర్ మండలం యల్లాయిగూడలోని విజయలక్ష్మి మెమోరియల్ స్టోన్ బ్రిడ్జి స్కూల్ లో జరిగిన నైపుణ్య శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై.. విద్యార్థులకు పలు సూచనలు చేశారు. కేఎల్ఆర్ పేదరికం పోవాలన్నా చదువు ఒక్కటే మార్గమని లక్ష్మారెడ్డి సూచించారు. గొప్ప గొప్ప చదువులు చదివి విదేశాలకు పోకుండా మన దేశానికి సేవ చేసి... అగ్రదేశాల నిపుణులు సైతం భారత్ కు వచ్చి పని చేసేలా చేయాలని భవిష్యత్ తరాలకు లక్ష్మారెడ్డి సూచించారు. ఈ స్కూల్ లో తల్లిదండ్రులు లేని విద్యార్థులకు ఉచితంగా విద్యనందించటం అభినందనీయమని యాజమాన్యాన్ని కిచ్చెన్న కొనియాడారు.విజయానికి పేదరికం అడ్డుకాదన్న కేఎల్ఆర్... మంచి ఆలోచనలు, పాజిటివ్ ధృక్పథంతో ముందు వెళ్లాలని సూచించారు. ఏదైనా సాధించాలన్న తపన చిన్నతనం నుంచే ఉండాలని.. దానిపై ధ్యాస పెట్టి రోజూ మననం చేసుకోవాలని... పుస్తకాల్లో రాసుకోవాలని విద్యార్థులకు కిచ్చెన్న తెలిపారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సైతం వారిలో ఉన్న నైపుణ్యాలను గుర్తించి ఆదిశగా ప్రోత్సాహించాలని కేఎల్ఆర్ కోరారు. ఈ కార్యక్రమంలో లీడ్ ఇండియా ప్రతినిధులు, స్కూల్ యాజమాన్యం, టీచర్లు పాల్గొన్నారు. కేఎల్ఆర్ ట్రస్ట్ ద్వారా ఉచితంగా లక్షల మంది విద్యార్థులకు లీడ్ ఇండియా నైపుణ్య శిక్షణ ఇవ్వటం సంతోషమని టీచర్లు అన్నారు.

# గ్రీన్ గ్రేస్ అపార్ట్మెంట్‌కు కేంద్ర పర్యావరణ శాఖ షాక్

**గుంటూరు, తెలంగాణ ముచ్చట్లున్యూస్ :**
గ్రీన్ గ్రేస్ అపార్ట్మెంట్ కు కేంద్ర పర్యావరణ శాఖ షాక్ ఇచ్చింది. పర్యావరణ అనుమతుల రద్దు చేస్తున్నట్లు పర్యావరణ శాఖఉత్తర్వులు జారీ చేసింది. ఈ గ్రీన్ గ్రేస్ అపార్ట్మెంట్ ను వైసీపీ నేత అంబటి మురళీకృష్ణ నిర్మిస్తున్న విషయం తెలిసిందే. అనుమతులు లేవని ఏపీ పీసీబీ అధికారులు ఇప్పటికే స్పష్టం చేసారు. ఈ నేపథ్యంలో గుంటూరు నగరపాలక సంస్థ.
పనులు నిలిపివేయాలని ఆదేశాలు ఇచ్చింది.

# రంజాన్ టైమ్ లో హలీం స్పెషల్ ఏంటంటే...

**నిజామాబాద్, తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**
హలీం.. రంజాన్ మాసంలో చాలా స్పెషల్. ఇతర సమయాల్లో హలీం లభించినా.. ఈ మాసంలో బాగా డిమాండ్ ఉంటుంది. దీన్ని తీసుకోవడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని ముస్లిం పెద్దలు చెబుతున్నారు. అలాగే దీని తయారీ విధానం, తినడం వల్ల వచ్చే లాభాల గురించి తెలుసుకుందాం.. హలీం.. దీని పేరు వినగానే నోరూరుతుంది. ఇది రంజాన్ మాసంలో చాలా స్పెషల్. హైదరాబాద్‌లో ఇది ప్రాచుర్యం పొందింది. ఇరాన్, పాకిస్తాన్, టర్కీ వంటి దేశాల్లో దీనికి డిమాండ్ ఎక్కువ. నిజాం పరిపాలన కాలంలో ఇది హైదరాబాద్‌కు చేరిందని చెబుతారు. నిజామీ ఆస్థానంలో ఉన్నతాధికారి అయిన సుల్తాన్ సైఫ్ నవాజ్ జంగ్.. హైదరాబాద్‌లో హలీమ్‌ను ప్రాచుర్యంలోకి తెచ్చారని చరిత్ర చెబుతోంది. మొదట చార్మినార్‌కు సమీపంలోని కంటోన్మెంట్ ప్రాంతంలో సైనికులకు ఫిల్లింగ్ డిష్‌గా దీన్ని ఉపయోగించారు. ఆ తర్వాత కాలక్రమంలో ఇది రంజాన్ వంటకంగా ప్రజాదరణ పొందింది.మొదటగా గోధుమలు, బార్లీ, కాయధాన్యాలను రాత్రంతా నానబెట్టాలి. తరువాత మాంసాన్ని చిన్న ముక్కలుగా కట్ చేసి సుగంధ ద్రవ్యాలతో ఉడికించాలి. నానబెట్టిన గోధుమలు, బార్లీ, కాయధాన్యాలను మెత్తగా చేసి ఉడికించిన మాంసంలో కలపాలి. ఈ మిశ్రమాన్ని నెయ్యి వేసి బాగా ఉడికించాలి. హలీం చిక్కగా తయారైన తరువాత దానిపై వేయించిన ఉల్లిపాయలు, జీడిపప్పు, కొత్తిమీరతో అలంకరించాలి. రంజాన్ మాసంలో రోజంతా ఉపవాసం ఉన్న తరువాత హలీం తినడం వల్ల శరీరానికి



కావలసిన శక్తి లభిస్తుంది. హలీం చాలా పోషకమైన ఆహారం. ఇందులో ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. రంజాన్ మాసంలో హలీంను కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి తినడం ఒక సంప్రదాయం. హలీం రుచికరమైన, పోషక ్మైన వంటకం. రంజాన్ మాసంలో తినడానికి అనుకూలంగా ఉంటుంది. హలీంలో కేలరీ లు అధికంగా ఉంటాయి కాబట్టి ఇది తక్షణ శక్తిని అందిస్తుంది. రంజాన్ మాసంలో ఉప వాసం తర్వాత హలీం తినడం వల్ల శరీరానికి అవసరమైన శక్తి లభిస్తుంది. హలీంలో ఫైబర్ అధికంగా ఉంటుంది, ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకం వంటి సమస్యలను నివారిస్తుంది. హలీంలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తహీనతను నివారించడంలో సహాయపడుతుంది.హలీం హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచుతుంది. హలీంలో కాల్షియం, ఇతర ఖనిజాలు ఉంటాయి. ఇవి ఎముకలను బలోపేతం చేస్తాయి. హలీంలో విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. హలీంలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది కడుపు నిండిన భావనను కలిగిస్తుంది, తద్వారా అతిగా తినడాన్ని నివారిస్తుంది. హలీంలో ఉండే పీచు పదార్థం, పోషకాలు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. హలీంలో ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. ఇవి కండరాల అభివృద్ధికి సహాయపడతాయి. హలీంలో ఉండే పోషకాలు రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. హలీంను మితంగా తీసుకోవడం వల్ల ఈ ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఎక్కువగా తింటే సమస్యలు కూడా రావొచ్చు అని వైద్యులు చెబుతున్నారు.

# తెలంగాణలో క్యాస్ట్ పాలిటిక్స్..?




**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**
తెలంగాణ రాజకీయాలు ఊహించని మలుపులు తిరుగుతున్నాయి. ముఖ్యంగా కులగణన తర్వాత క్యాస్ట్ పాలిటిక్స్ జోరందుకున్నాయి. ఓవైపు బీసీ నినాదం తెరపైకి రాగా.. మరోవైపు మున్నూరు కాపు నేతలు భేటీ అయ్యారు. ఈ సమావేశానికి బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు హాజరవ్వడం గమనార్హం.కాంగ్రెస్ మాజీ ఎంపీ వి.హనుమంతరావు ఇంట్లో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన మున్నూరు కాపు నేతలు సమావేశమయ్యారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ.. తీర్మానం చేశారు. అటు నామినేటెడ్ పోస్టుల్లోనూ తగిన ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. కులగణనపై పలు సందేహాలు ఉన్నాయని.. ప్రతి గ్రామంలో కులగణన వివరాలు ప్రభుత్వం ప్రదర్శించాలని డిమాండ్ చేశారుమున్నూరు కాపుల జనాభాను ప్రభుత్వం తక్కువ చేసి చూపెట్టిందని నేతలు అభిప్రాయపడ్డారు. అందుకు ప్రత్యేకంగా కులం తరుపున సర్వే కమిటీ వేసుకున్నారు. మున్నూరు కాపు కార్పొరేషన్‌ను కో ఆపరేటివ్ సొసైటి లాగా తుతూ మంత్రంగా ఏర్పాటు చేశారని.. పూర్తి స్థాయి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి ఛైర్మన్‌ను నియమించాలని నిర్ణయించారు.మున్నూరు కాపు కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం కనీసం 20వేల మందికి విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని ఈ సమావేశంలో తీర్మానించారు. కోకాపేటలో గత ప్రభుత్వం 5 ఎకరాల భూమిని మున్నూరు కాపు భవన నిర్మాణం కోసం ఇచ్చింది. అక్కడ భూమి ఉన్న నేపథ్యంలో దాన్ని సమంతరం చేసి భవన నిర్మాణం చేసుకునేందుకు వీలుగా.. నిధులు పెంచాలని నేతలు కోరారు.మున్నూరు కాపు భారీ బహిరంగ సభ నిర్వహించాలని ఏకగ్రీవంగా తీర్మాణం చేశారు. తాజా రాజకీయాలపై చర్చించి.. పార్టీలకు అతీతంగా సంఘటితంగా ముందుకెళ్లాలని నిర్ణయించారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు.. మున్నూరు కాపుల ప్రాతినిధ్యం లేకుండా ఏ మంత్రివర్గం లేదని.. కచ్చితంగా మున్నూరు కాపులకు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు.మున్నూరు కాపులకు కోకాపేట్‌లో ఇచ్చిన ఆత్మగౌరవ భవన నిర్మాణానికి తగిన ప్రాధ్యానత ఇస్తూనే, 10 వేల కోట్ల నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు నేతలు. మున్నూరు కాపు కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది కనీసం 20వేల మందికి విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని తీర్మానించారు. దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న కాచిగూడ మున్నూరు కాపు సంఘ భవనాన్ని తిరిగి ఇవ్వాలని నేతలు డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో భారీ బహిరంగ సభకు ప్లాన్ చేస్తున్నారు. తమ సత్తా ఏంటో చూపించాలని నేతలందరూ తీర్మానం చేశారు. ఆ సభకు ఛైర్మన్ వీహెచ్, సలహాదారుడిగా కేకే వ్యవహరించనున్నట్లు సమాచారం. దీనికితోడు ఉమ్మడి ఏపీలో తమ కమ్యూనిటీకి మంత్రి పదవి ఉండదేని, ఈ ప్రభుత్వంలోనూ అవకాశం ఇవ్వాలని నేతలంతా ప్రభుత్వాన్ని కోరనున్నారు.విప్ ఆది శ్రీనివాస్‌కు మంత్రి పదవి ఇవ్వాలన్నది నేతల డిమాండ్. ఆపై ఓ తీర్మానం కూడా చేశారు. నామినేటెడ్ పోస్టుల్లోనూ తగిన ప్రాధాన్యత ఇవ్వాలన్నది మరొక డిమాండ్. ప్రత్యేకంగా కులం తరపున సర్వే కమిటీ వేసినట్టు తెలుస్తోంది. మున్నూరు కాపు కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి ఛైర్మన్‌ను నియమించాలన్నది కొందరు నేతల మాట. తాజా రాజకీయాలపై చర్చించిన వివిధ పార్టీల నేతలు, పార్టీలకు అతీతంగా ముందుకెళ్లాలని నిర్ణయించారు.దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న కాచిగూడ మున్నూరు కాపు సంఘ భవనాన్ని.. ప్రభుత్వం కులానికే తిరిగి ఇవ్వాలని నేతలు డిమాండ్ చేశారు. మున్నూరు కాపు భారీ బహిరంగ సభ నిర్వహణ కోసం మళ్లీ భేటీ కావాలని నేతలు నిర్ణయించారు. ఈ భేటీలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సస్పెండ్ పైనా చర్చ జరిగింది. కాంగ్రెస్ పార్టీ పునరాలోచన చేసి నిర్ణయం తీసుకుంటే బాగుండేదనే అభిప్రాయం వ్యక్తమైంది. రాజకీయ కుట్రలను ఛేదిస్తూ.. సంఘటితంగా కలిసి పనిచేయాలని నేతలు చర్చించుకున్నారు.మున్నూరు కాపు నేతల సమావేశం తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఓరకంగా ప్రభుత్వానికి హెచ్చరికలు పంపారనే చర్చ జరుగుతోంది. తమ సామాజికవర్గానికి చెందిన వారికి మంత్రి పదవి ఇవ్వాలనే ప్రధాన డిమాండ్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. దీనిపై కాంగ్రెస్ ప్రభుత్వం, అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనన్న చర్చ జరుగుతోంది.?

# బీఆర్ఎస్ ఇండ్లు ఇవ్వకుండా మోసం చేసింది..

**పెద్దపల్లి, తెలంగాణ ముచ్చట్లున్యూస్ :**
పేదల కళ్ళల్లో ఆనందం చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పెద్ద పల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామంలో సోమవారం రోజున ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అధికారులతో, స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ముగ్గు పోసి భూమి పూజ చేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణ రావు మాట్లాడుతూ- పేదలకు, బడుగు వర్గాల ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మిస్తామని గత ప్రభుత్వం ఒక్కరికి కూడా ఇవ్వకుండా అన్యాయం చేసిందని అన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మడమ తిప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వడం జరుగుతుందన్నారు. త్వరలోనే నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లోనూ ఇండ్ల నిర్మాణాలకు మంజూరు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇండ్లు నిర్మించుకోవడానికి అవసరమైన అన్ని హంగులను సిద్ధం చేసుకోవాలని ఆయన లబ్ధిదారులను కోరారు. జాప్యం లేకుండా ఇళ్ళను నిర్మించుకోవాలని సూచించారు. ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రకారం ప్రజా సంక్షేమ పథకాలను దశల వారీగా చేపడుతున్నట్టు విజయరమణ రావు తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో పేద ప్రజల సొంతింటి కళ నెరవురుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ ,మార్కెట్ కమిటీ ఛైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో ఛైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు సాయిరి మహేందర్,



దానాయక్ దామోదర్ రావు,దుగ్యల సంతోష్ రావు, సతీష్ రావు,ఆనంద రావు, కాల్వల శ్రీనివాస్,బిరుదు కృష్ణ, అబ్బాయి గౌడ్, శేఖర్,మాతంగి లచ్చయ్య,సుల్తానాబాద్ మండ ్లం యూత్ అధ్యక్షులు అజయ్, దాసరి రాజమల్లు, తిరుపతి రెడ్డి, సంపత్ రెడ్డి,మల్లయ్య, శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





## తెలంగాణకు అన్యాయం జరుగుతోంది

● మొదటిపేజీ తరువాయి

హామీ ఇచ్చారని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కృష్ణా ట్రిబ్యునల్ ద్వారా తెలంగాణకు అధిక నీరు ఇచ్చేలా సహకరించాలని కేంద్రాన్ని కోరినట్లు ఆయన చెప్పారు. పాలమూరు రంగారెడ్డి, సమ్మక్క సారక్క, సీతారామ సాగర్ ప్రాజెక్టులకు నీటి కేటాయింపులతోపాటు నిధులు సైతం ఇవ్వాలని తాము అడిగాని వివరించారు. అలాగే కృష్ణా నదిలో శ్రీశైలం, నాగార్జున సాగర్ సహా ఇతర ప్రాజెక్టులలో టెలీ మెట్రీ పరికరాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరామన్నారు. అవసరమైతే.. టెలీమెట్రీల కోసం తెలంగాణ, ఆంధ్రా వాటా ఖర్చు సైతం తామే భరిస్తామని కేంద్రానికి స్పష్టం చేశామని వివరించారు. తమ ఈ ప్రతిపాదనపై కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ సానుకూలంగా స్పందించారన్నారు. మరోవైపు ఇండియా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ నుంచి తెలంగాణకు 50 ఏళ్ల పాటు దీర్ఘకాలిక వడ్డీ లేని రుణం ఇవ్వాలని కోరామన్నారు. అలాగే మేడిగడ్డ, సుందిళ్ల ప్రాజెక్టులపై నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ నుంచి త్వరగా నివేదిక అందేలా ఆదేశించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. అయితే తెలంగాణ జల వనరుల విషయంలో కేంద్రం వద్ద సీఎం రేవంత్ రెడ్డి, తాను.. బలమైన వాదనలు వినిపించామని తెలిపారు. కృష్ణా జలాల వివాదంలో రోజు వారీగా కేంద్రం జోక్యం చేసుకుంటుందని హామీ ఇచ్చిందని చెప్పారు. అదే విధంగా దీర్ఘకాలికంగా బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ త్వరితగతిన విచారణ పూర్తి చేయాలని కోరాన్నారు. తుమ్మిడిహట్టి సమీపంలో గతంలో కాంగ్రెస్ ప్రతిపాదించి పనులు మొదలు పెట్టనున్నామన్నారు. ప్రాణహిత – చేవెళ్ల ప్రాజెక్టు విషయంలో కూడా కేంద్రంతో చర్చించామన్నారు. మహారాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి భూసేకరణ విషయంలో సహకరించాలని కేంద్రాన్ని కోరినట్లు వివరించారు.

## డంక్ అండ్ డ్రైవ్‌లో నాలుగోసారి పట్టుబడ్డ వ్యక్తి..

● మొదటిపేజీ తరువాయి

ట్రాఫిక్ సీఐ మాట్లాడుతూ.. ఫిబ్రవరి నెలలో జరిపిన డ్రంక్ అండ్ డ్రైవ్ లో 440 మంది మద్యం తాగి వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడ్డారని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యల కోసం న్యాయస్థానంలో హాజరుపరిచారు. వారిలో 5 మందికి ట్రాఫిక్ డ్యూటీ, ఇద్దరికీ రెండు రోజుల చొప్పున జైలు శిక్ష విధించారని పేర్కొన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారికి రూ. 6,37,800 లక్షల జరిమానా విధించడం జరిగిందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ప్రాణాలు కోల్పోవడం, ప్రమాదాల బారిన పడడమే కాకుండా కుటుంబాలకు శిక్ష వేసిన వారు అవుతున్నారని తెలిపారు. మద్యం సేవించి వాహనాల నడుపుతూ పట్టుపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## మావోయిస్టులపై ఎన్‌కౌంటర్లను నిలిపివేయాలి..

● మొదటిపేజీ తరువాయి

సిట్టింగ్ న్యాయమూర్తితో న్యాయ విచారణ జరిపించాలని సూచించారు. 14 నెలల కాలంలో 434 మందిని కేంద్ర ప్రభుత్వం పొట్టన పెట్టుకుందని వారు ఆరోపించారు. మూలవాసీ బచావో మంచ్ నేతలు రఘు, గజేంద్ర, లక్ష్మణ్‌ను గత నెల 27వ తేదీన రాయపూర్‌లో ఎన్‌ఐఏ పోలీసులు అరెస్ట్ చేశారని వారిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమాజంలోని ప్రతి మనిషి జీవించే హక్కు ఉందని ఆ హక్కును కాలరాసేందుకు డబుల్ ఇంజన్ సర్కార్ గా ప్రకటించుకున్న బీజేపీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ఛత్తీస్‌గఢ్‌లో ఏర్పాటు చేసిన పోలీసు క్యాంపులను ఎత్తివేసి అక్కడ ప్రజలు స్వేచ్ఛగా జీవించే వాతావరణం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో వేదిక నేతలు ఎం.రాజు, రాంబాబు పాల్గొన్నారు.

## కొత్త మెడికల్ కాలేజీలపై మంత్రి సమీక్ష

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లున్యూస్ :**

రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన మెడికల్ కాలేజీలు, వాటి అనుబంధ టీచింగ్ హాస్పిటళ్ల నిర్మాణ పనులపై ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సమీక్ష నిర్వహించారు. ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ఆఫీస్లో జరిగిన ఈ సమావేశంలో ఆర్ అండ్ బీ, ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నిర్మాణ పనులను వీలైనంత వేగంగా పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. మెడికల్ విద్యార్థులకు, పేషెంట్లకు ఇబ్బంది కలిగించకూడదని సూచించారు. పనులను విభజించుకోవాలని, వర్షాకాలం వచ్చే లోపల ముఖ్యమైన పనులన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జగిత్యాల ఎమ్మెల్యే, డాక్టర్ సంజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ..?

● మొదటిపేజీ తరువాయి



తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ క్రమంలో.. పార్టీ నాయకత్వం మల్లన్న తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయటమే కాకుండా క్షమశిక్షణా చర్యల కింద అతన్ని పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. ఇంతవరకు అందరూ ఊహించిందే. కానీ.. ప్రస్తుతం బీసీ రాగం ఎత్తున్న తీన్మార్ మల్లన్న తర్వాత ఏం చేయబోతున్నారు.. ఎలాంటి రాజకీయ ముందడుగు వేయనున్నారన్నది తెలంగాణ పాలిటిక్స్‌లో సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. అయితే.. గత కొంత కాలంగా తెలంగాణలో కొత్త రాజకీయ పార్టీ రాబోతుందని సోషల్ మీడియాలో జోరుగా వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. దీంతో తీన్మార్ మల్లన్న సొంతంగా రాజకీయ పార్టీని స్థాపించనున్నారా.. లేదంటే మరేదైనా పార్టీ తీర్థం పుచ్చుకోనున్నారా అన్నది ఉత్కంఠగా మారింది. అయితే.. అన్ని పార్టీల్లోనూ ఉన్నత కులస్థులే ఉన్నారని.. బీసీలకు ప్రాతినిధ్యం లేకుండా పోతోందంటూ ప్రతిసారి తన గళాన్ని వినిపిస్తున్న తీన్మార్ మల్లన్న.. బీసీ నినాదంతో కొత్త పార్టీ పెట్టనున్నారన్న అభిప్రాయాలు పెద్ద ఎత్తున వ్యక్తమవుతున్నాయి. ఇందుకు బలం చేకూర్చేలా.. ఇప్పటికే "అవసరమైతే బీసీలంతా కలిసి ఓ పార్టీ పెడతాం" అంటూ ఆర్. కృష్ణయ్య, వట్టే జానయ్య లాంటి బీసీ సీనియర్ నాయకులు బహిరంగంగానే ప్రకటనలు చేశారు. దీంతో.. బీసీ నాయకులందరినీ ఒక్కతాటిపైకి తీసుకొచ్చేందుకు నడుం బిగించిన తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ పెట్టే దిశగానే అడుగులు వేసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు జనాలు. అయితే.. గత కొంతకాలంగా తెలంగాణ రాజకీయాల్లో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో.. గత నెలలో నిర్వహించిన వరగంల్ బీసీ సభలోనే తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ ప్రకటిస్తారన్న ప్రచారం జోరుగా సాగింది. అయితే.. ఆ ప్రచారం మాత్రం నిజం కాలేదు. కాగా.. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ తనను సస్పెండ్ చేయటంతో.. ఇక ఎలాంటి అడ్డంకులు లేవని.. కొత్త పార్టీ పెట్టటం ఖాయమంటూ ఆయనకు మద్దతిచ్చే వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.

బీసీ నినాదం వల్లే కాంగ్రెస్ పార్టీ మల్లన్నను సస్పెండ్ చేసిందని.. బీసీల మద్దతు ఆయనకు ఇప్పటికే కావాల్సినంత వచ్చిందని చెప్తున్న ఆయన మద్దతుదారులు.. కొత్త పార్టీ పెట్టేందుకు ఇదే సరైన సమయమని అభిప్రాయ పడుతున్నారు. అయితే.. బీసీ సంఘాల నాయకులతో చర్చించిన తర్వాతే తన రాజకీయ భవిష్యత్‌పై మల్లన్న అధికారికంగా ప్రకటన చేయనున్నారన్న టాక్ వినిపిస్తోంది. ఇదిలా ఉంటే.. మరో ఆసక్తికర చర్చ కూడా సోషల్ మీడియాలో నడుస్తోంది. తీన్మార్ మల్లన్న గతంలో బీజేపీలో చేరగా..

కొన్ని కారణాల వల్ల బయటికి వచ్చి ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీతో దోస్తీ కట్టిన విషయం తెలిసిందే. అయితే.. గత కొంతకాలంగా బీసీ నినాదాన్ని గట్టిగానే వినిపిస్తున్న బీజేపీ పార్టీలోకి.. తీన్మార్ మల్లన్న మళ్లీ వెళ్లే అవకాశం కూడా లేకపోలేదన్న టాక్ వినిపిస్తోంది. ఇది ఒక వాదన అయితే.. తీన్మార్ మల్లన్న తెలంగాణ టీడీపీ తీర్థం పుచ్చుకోనున్నారన్న ఆసక్తికర టాక్ నడుస్తోంది. కొంతకాలంగా తెలంగాణలో టీడీపీ యాక్టివ్ అయ్యేందుకు ప్రయత్నాలు చేస్తుండగా.. సరైన నాయకుడు ముందుకు రావటం లేదు. అయితే.. టీడీపీ ముందు నుంచి బీసీల పార్టీగా పేరున్న నేపథ్యంలో.. రాష్ట్ర అధ్యక్షుడి పదవి కూడా ఖాళీగానే ఉండటంతో.. తీన్మార్ మల్లన్నకు ఇది కలిసొచ్చే అంశమేనన్న విశ్లేషణలు కూడా వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్సీగా గెలిచిన తీన్మార్ మల్లన్న? తనదైన శైలిలోనే ముందుకెళ్లే ప్రయత్నం చేశారు. బీసీ నినాదాన్ని బలంగా వినిపించే దిశగా అడుగులు వేశారు. కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ?. పలువురు నేతల తీరును సూటిగా ప్రశ్నించటం మొదలుపెట్టారు. కొన్ని వేదికలపై వివాదాస్పద వ్యాఖ్యలు చేయటంతో? తీన్మార్ మల్లన్న వ్యవహారం కాంగ్రెస్ లో హాట్ టాపిక్ గా మారింది. వచ్చేది బీసీ రాజ్యమేనని? ఇందుకోసం ఎక్కడివరకైనా పోరాటం చేస్తామంటూ ప్రకటనలు కూడా చేశారు. ఇటీవలే తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన కులగణన వివరాలను తీన్మార్ మల్లన్న తీవ్రంగా వ్యతిరేకించారు. బీసీల లెక్కలను తక్కువ చేసే కుట్ర జరిగిందని.. కేసీఆర్ చేసిన సర్వేనే కరెక్ట్ అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు ఆ నివేదికను కాల్చి నిరసన వ్యక్తం చేశారు. ఇక వరంగల్ వేదికగా నిర్వహించిన బీసీ సభలో?. ఓ సామాజికవర్గంపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దీంతో ఆ వర్గం వారు గాంధీ భవన్ లోనే కాదు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేశారు. ఫలితంగా తీన్మార్ మల్లన్న తీరు? కాంగ్రెస్ పార్టీలో రచ్చకు దారి తీసింది. ఆయనపై చర్యలు తీసుకోవాలనే డిమాండ్లు తెరపైకి వచ్చాయి. షోకాజ్ నోటీసులు ఇవ్వగా.. మల్లన్న నుంచి వివరణ రాలేదు. దీంతో ఆయన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ ఆదేశాలు ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ సస్పెన్షన్ వేటు వేయటంతో? తీన్మార్ మల్లన్న దారెటు అన్న చర్చ జోరుగా జరుగుతోంది. అయితే బీసీ వాదంతో కొత్త పార్టీ ప్రకటిస్తారనే వాదన కూడా వినిపిస్తోంది. మరోవైపు కొత్త పార్టీ కాకుండా?. ఓ ప్రాంతీయ పార్టీలో చేరుతారని? ఆ పార్టీ పగ్గాలు ఆయన చేతికే వస్తాయన్న అభిప్రాయాలు, విశ్లేషణలు కూడా వినిపిస్తున్నాయి. ఇవన్నీ కాకుండా?. గతంలో మాదిరిగా తిరిగి బీజేపీ పార్టీలో చేరుతారా..? అన్న ప్రశ్నలు కూడా తెరపైకి వస్తున్నాయి. ప్రస్తుత పరిణామాల మధ్య తీన్మార్ మల్లన్న? బీసీ వర్గాలకు చెందిన మేధావులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ఏ విధంగా ముందుకెళ్లాలనే దానిపై సమాలోచనలు చేస్తున్నారని సమాచారం. అయితే నిజంగానే కొత్త పార్టీ ప్రకటించి జనాల్లోకి వెళ్తారా..? లేక బీసీ సంఘాలతో కలిసి పోరాటం చేస్తారా..? అనేది తేలాల్సి ఉంది..! మరోవైపు.. ముందు నుంచి బహుజన సమాజం కోసమే తన యుద్ధం అంటూ నినదిస్తున్న మల్లన్న.. బీఎస్పీ పార్టీవైపు కూడా అడుగులు వేసే అవకాశాలు లేకపోలేదంటూ సోషల్ మీడియాలో మరో చర్చ నడుస్తోంది. ఇన్ని విశ్లేషణలు, అంచనాల మధ్య.. తీన్మార్ మల్లన్న ఏం చేయబోతున్నారు.. ఎటువైపు అడుగులు వేయనున్నారన్నది ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

# సక్సెస్ మీట్‌లో హీరో ప్రదీప్ రంగనాథన్

**ఇంటర్‌నెట్ డెస్క్ న్యూస్ , తెలంగాణ ముచ్చట్లు :**

రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్'ను ఇంత పెద్ద హిట్ చేసిన తెలుగు ఆడియెన్స్‌కు థాంక్స్.. దక్షిణ భారత చలనచిత్ర పరిశ్రమలో ప్రముఖ నిర్మాణ సంస్థల్లో ఒకటైన ఏజీఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్ మీద ప్రదీప్ రంగనాథన్ హీరోగా అశ్వత్ మారిముత్తు తెరకెక్కించిన చిత్రం 'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్'. ఈ సినిమాలో అనుపమ పరమేశ్వరన్, కయాదు లోహర్ హీరోయిన్లుగా నటించారు. ఈ చిత్రాన్ని కల్పాతి ఎస్. అఘోరం, కల్పాతి ఎస్. గణేష్, కల్పాతి ఎస్. సురేష్ నిర్మించారు. ఫిబ్రవరి 21న వచ్చిన ఈ చిత్రం వంద కోట్ల క్లబ్బులో జాయిన్ అయింది. సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అవ్వడంతో యూనిట్ అంతా కలిసి సక్సెస్ మీట్‌ను నిర్వహించింది. సోమవారం నిర్వహించిన ఈ సక్సెస్ మీట్‌లో.. ప్రదీప్ రంగనాథన్ మాట్లాడుతూ .. 'ఓ ఫ్రెండ్‌కు మంచి సినిమా ఇవ్వాలని అశ్వత్ ఈ కథను మొదలు పెట్టారు. ప్రయత్నిస్తే కచ్చితంగా జరుగుతుంది అనే పాయింట్‌తో ఈ సినిమాను స్టార్ట్ చేశాం. మంచి సినిమాను చేయాలనే ఉద్దేశంతోనే మా నిర్మాత అర్చనా మేడం ఈ ప్రాజెక్ట్‌ను ప్రారంభించారు. ఈ సినిమాకు వచ్చిన రెస్పాన్స్‌ను థియేటర్లో చూసి అశ్వత్ ఎమోషనల్ అయ్యారు. తెలుగు ఆడియెన్స్ చూపించిన ప్రేమకు మేం ముగ్దులం అయ్యాం. లియోన్ జేమ్స్ మంచి సంగీతాన్ని ఇచ్చారు. మాకు ఇంత పెద్ద హిట్ ఇచ్చిన తెలుగు ఆడియెన్స్‌కు థాంక్స్. అనుపమ పాత్రకు మంచి రెస్పాన్స్ వస్తోంది. అడాప్టెడ్ సన్ అంటూ నా మీద మీమ్స్ వేస్తున్నారు. నన్ను మీలో ఒకడిగా చేర్చుకున్నందుకు థాంక్స్. తెలుగు ఆడియెన్స్‌కి ఎప్పుడూ రుణపడి ఉంటాను' అని అన్నారు. అశ్వత్ మారిముత్తు మాట్లాడుతూ .. 'రాజమౌళి నాకు స్ఫూర్తి. సినిమాలో ఎమోషన్ కనెక్ట్ అయితే అన్ని ప్రాంతాల వారికి కనెక్ట్ అవుతుందని ఆయన నిరూపించారు. ప్రేమ, స్నేహం, తల్లిదండ్రులు అనేది యూనివర్సల్ కాన్సెప్ట్. ఈ మూడు కూడా మా సినిమాలో ఉన్నాయి. అందుకే మా చిత్రాన్ని ఆడియెన్స్ ఇంత పెద్ద హిట్ చేశారు. నా టీం, హీరోతో ఉన్న స్నేహం వల్లే మా చిత్రం ఇంత బాగా వచ్చింది. మహేష్ బాబు గారు ఓ మై కడవలే సినిమా గురించి ట్వీట్ వేయడంతో బాగా రీచ్ వచ్చింది. తెలుగు ఆడియెన్స్ అంతా ఆ సినిమాను చూశారు. ఇప్పుడు మా డ్రాగన్ మూవీని కూడా ఆయన చూసి ట్వీట్ చేయాలని కోరుకుంటున్నాను. తమిళనాడులో ఈ సినిమా చాలా బాగా రన్ అవుతోంది. తెలుగులోనూ ఆడియెన్స్ అంతే బాగా ఆదరిస్తున్నారు. మా సినిమా చాలా కలర్ ఫుల్‌గా ఉంటుంది. సినిమా అంతా నవ్వించాం. కానీ ఎండింగ్‌లో మాత్రం మంచి సందేశాన్ని ఇచ్చి పంపిస్తాం. ముమ్మందు మరిన్ని మంచి చిత్రాలతో ఆడియెన్స్ ముందుకు వస్తాను' అని అన్నారు. రవి శంకర్ మాట్లాడుతూ .. "డ్రాగన్' మూవీ బ్లాక్ బస్టర్ అయింది. కేవలం యూత్ సినిమా కాదు. ఎంత వినోదం ఉన్నా కూడా అంతర్లీనంగా మంచి సందేశాన్ని ఇచ్చారు. ఫ్యామిలీ అంతా కలిసి చూడదగ్గ చిత్రమిది. ఇంకా చూడని వాళ్లుంటే వెంటనే వెళ్లి చూడండి' అని అన్నారు. అర్చనా కల్పతి మాట్లాడుతూ .. 'మా సినిమాను ఇంతలా ఆదరిస్తున్న తెలుగు ఆడియెన్స్‌కు, మీడియాకు థాంక్స్. మా సినిమాను ఇంత గ్రాండ్‌గా రిలీజ్ చేసిన మైత్రి మూవీస్‌కు, శశి గారికి, రవికి థాంక్స్' అని అన్నారు. మైత్రి శశిధర్ మాట్లాడుతూ.. 'మా సినిమాను ఇంత బాగా ఆదరించి హిట్ చేసిన ఆడియెన్స్, సపోర్ట్ చేసిన మీడియాకు థాంక్స్. మాకు ఈ మూవీని డిస్ట్రిబ్యూట్ చేసే అవకాశం ఇచ్చిన అర్చనా గారికి థాంక్స్. ఇది చాలా గొప్ప సినిమా. అశ్వత్ డైరెక్షన్, ప్రదీప్ రంగనాథన్ యాక్టింగ్ అందరినీ ఆకట్టుకుంది. ఈ చిత్రంలో మాదిరే కాలేజ్ టైంలో మాకు మా పేరెంట్స్ సపోర్ట్ చేశారు. మాలాంటి వాళ్లందరికీ చాలా కనెక్ట్ అయింద'ని అన్నారు. లియోన్ జేమ్స్ మాట్లాడు తూ.. 'తెలుగు ఆడియెన్స్ డ్రాగన్ మూవీని చాలా ఎంజాయ్ చేస్తున్నారు. ఈ మూవీకి మీరంతా చూపించిన ప్రేమకు థాంక్స్. ఇంకా సినిమాని చూడని వాళ్లుంటే వెంటనే చూడండి' అని అన్నారు.

# పుతిన్ కంటే అక్రమ వలసదారులతోనే ముప్పు ఎక్కువ..?

**వాషింగ్టన్, తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**

రష్యా అధ్యక్షుడు పుతిన్ కంటే అక్రమ వలసదారుల తోనే ముప్పు ఎక్కువని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈమేరకు ట్రూత్ సామాజిక మాధ్యమంలో పోస్టు పెట్టారు. "మనం పుతిన్ గురించి ఎక్కువ ఆందోళన చెందాల్సిన పనిలేదు. మనదేశం లోకి ప్రవేశించే రేప్ గ్యాంగ్స్, డ్రగ్ లార్డ్, హంతకులు, మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారిపైనే ఎక్కువగా దృష్టి సారించాలి. అప్పుడే మనకు ఐరోపా లాంటి పరిస్థితి ఉండదు " అని ట్రంప్ వ్యాఖ్యలు చేశారు. ఫిబ్రవరిలో కేవలం 8326 మంది అక్రమ వలసదారులు మాత్రమే దేశ సరిహద్దుల్లో పట్టుబడ్డారని ట్రంప్ పేర్కొన్నారు. జోబైడెన్ అధికారంలో ఉన్న సమయంలో ప్రతినెలా దేశం లోకి మూడు లక్షల మంది అక్రమంగా ప్రవేశించేవారని గుర్తు చేశారు. ఈ గణాంకాలకు సంబంధించి సీబీపీ విడుదల చేసిన నివేదికలను ఉటంకించారు. దాదాపు 95 శాతం వలసలు తగ్గినట్టు వెల్లడించారు. తన పాలనలో ఎవరైనా చట్ట విరుద్ధంగా దేశం లోకి ప్రవేశించాలని ప్రయత్నిస్తే పెద్ద మొత్తంలో జరిమానాలు, తక్షణ బహిష్కరణను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ట్రంప్ ప్రకటనను పలు వార్తా సంస్థలు తప్పు పట్టాయి. ఆయన చూపిన గణాంకాలు ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని దుయ్యబట్టాయి. అమెరికా కస్టమ్స్, బోర్డర్ ప్రొటెక్షన్ విడుదల చేసిన డేటాను ఫాక్స్ న్యూస్ పంచుకుంది. బైడెన్ అధికారంలో ఉన్న చివరి వారంలో దాదాపు 20,086 మంది అక్రమ వలసదారులను గుర్తించినట్టు పేర్కొంది. ట్రంప్ అధికారం లోకి వచ్చిన మొదటివారంలో 7287 మంది పట్టుబడ్డారని వెల్లడించింది. అయితే అధ్యక్షుడు పేర్కొన్నట్టు ఈ సంఖ్యలో గణనీయమైన తగ్గుదల అనటం నిజం కాదని, కేవలం 65 శాతం మాత్రమే తగ్గాయని తెలియజేసింది.



# ఉపాధి హామీ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి



**హనుమకొండ, తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**
ఉపాధి హామీ పనులకు సంబంధించి మండలాలకు నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు, వాటి పురోగతి, నిర్దేశిత లక్ష్యం పూర్తి చేయడం పై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ మార్చి నాటికల్లా మంజూరైన పనులు, ఇప్పటి వరకూ చేపట్టిన పనులు, పనులకు సంబంధించిన ప్రణాళిక, ఇతర అభివృద్ధి పనులపై కలెక్టర్ అధికారులతో సమీక్షించారు. జిల్లాలోని మండలాలలో ఉపాధి హామీ పనులకు సంబంధించిన పనుల శాతాన్ని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను జిల్లా కలెక్టర్ కు వివరించారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పనుల పురోగతిని ఎస్‌ఈ శంకరయ్య కలెక్టర్ కు నివేదించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ అన్ని మండలాల్లో ఉపాధి హామీ పనులను నిర్దేశిత లక్ష్యాన్ని చేరే విధంగా గడువులోగా పూర్తిచేసే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. ఉపాధి హామీ పనులలో కూలీల భాగస్వామ్యం పెంచా లని, అదే విధంగా నిర్దేశిత లక్ష్యం సాధించి ఉపాధి హామీ పథకానికి సంబంధించి మెటీరి యల్‌ను సద్వినియోగం చేసుకునే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా పనులను పూర్తి చేయాలన్నారు. గ్రామపంచాయతీల వారిగా పురోగతిలో ఉన్న ఉపాధి పనులు, ఇతర అభివృద్ధి పనులను పూర్తిచేసే విధంగా సంబం ధిత మండలాల ఎంపీడీవోలు చర్యలు చేపట్టా లన్నారు. ఉపాధి పనులకు సంబంధించిన పనులు, బిల్లుల చెల్లింపుల వివరాల రోజువారీ నివేదికను ఎంపీడీవోలు సమర్పించాలన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన గ్రామపంచాయతీ కార్యాలయాల భవనాల నిర్మాణ పనులు, సిసి రోడ్లు, అంగన్వాడి భవనా ల నిర్మాణ పనులను త్వరగా పూర్తయ్యేటట్టు చర్యలు చేపట్టాలన్నారు. నిర్దేశిత గడువు తక్కువ గా ఉన్నందున ప్రతిరోజు పనులలో పురోగతి ఉండాలన్నారు. ఈ సమావేశంలో అదనపు డీఆర్డీవో శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ డీఈ శ్రీనివాసరావు, ఎంపీడీవోలు,ఏఈలు, పాల్గొన్నారు.

# కేయూలో పార్ట్ టైం నోటిఫికేషన్ విడుదల చేయాలి



**హనుమకొండ, తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**
ఈరోజు కాకతీయ యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ కర్నాటి ప్రతాపరెడ్డి చాంబర్లో వివిధ విద్యార్థి సంఘాల నాయకులు పార్ట్ టైం నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని ఆందోళన చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని యూనివర్సిటిలో పార్ట్ టైం నోటిఫికేషన్ విడుదల చేశారు రిక్రూట్ మెంట్ కూడా చేశారని, కాకతీయ యూనివర్సిటీలో గడిచిన 10 సంవత్సరాల నుంచి పార్ట్ టైం నోటిఫికేషన్ ఇవ్వలేదు, కాకతీయ యూనివర్సిటీ అధికారులు దీనిపై నిర్లక్ష్యం చేస్తున్నారు. కాకతీయ యూనివర్సిటీలో సరిపడా ప్రొఫెసర్లు లేరు చాలామంది ప్రొఫెసర్లు రిటైర్మెంట్ అవడం జరిగింది, లెక్చరర్స్ కొరత ఉంది,
క్లాసులు సరిగా జరగడం లేదని విద్యార్థులు ఆందోళన చేయడం జరుగుతోంది, కాకతీయ యూనివర్సి టీలో పాఠాలు చెప్పకుండానే పరీక్షలు పెడుతు న్నారని విద్యార్థులు తమ ఆవేదనను వ్యక్తం చేయడం జరుగుతుంది. విద్యార్థుల బంగారు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, కాకతీయ యూనివర్సిటీ అభివృద్ధిని మనుగడను దృష్టిలో, ఉంచుకొని ఈ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ సమస్యపై స్పందించి, వెంటనే కాకతీయ యూని వర్సిటీలో పార్ట్ టైం నోటిఫికేషన్ విడుదల చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేయడం జరిగింది. పోలీస్ డిపార్ట్ మెంట్ వారికి విద్యార్థి సంఘాల నాయకులకు మధ్య వాగ్వివాదం జరిగింది. యూనివర్సిటీ అధికారులు స్పందించి తొందరలోనే నోటిఫికే షన్ ఇస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ కాకతీయ యూని వర్సిటీ ఇన్చార్జ్ డాక్టర్ వడ్డేపల్లి మధు, భారతీయ రాష్ట్ర సమితి హన్మకొండ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ఆరూరి రంజిత్, కుడా కన్వీనర్ డాక్టర్ మద్దిరాల మోహన్ రెడ్డి,కుడా బాధ్యులు పంతంగి చందర్ రావు, యూత్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ పాషా, డాక్టర్ బండి సంపత్, కుమార్ కుమారస్వామి, డాక్టర్ పాశం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సాగు నీరు అందేలా పటిష్ట చర్యలు

**రాబోయే 10 రోజుల పాటు అధికారులు అప్రమత్తంగా ఉంటూ నీటి సరఫరా పర్యవేక్షించాలి**

**ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా లోటు రాకుండా చర్యలు**

**రిజర్వాయర్ ల నుండి విడుదల చేసే నీటిని సమర్థవంతంగా వినియోగించాలి**

**యాసంగి సాగు నీటి సరఫరా , గురుకులాల సందర్శన పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిఎస్ : రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి**

**పెద్దపల్లి- తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**
యాసంగి పంటలో చివరి ఆయకట్టు వరకు రైతులకు సాగు నీరు అందేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు.సోమవారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి యాసంగి సాగు నీటి సరఫరా , నీటి పారుదల శాఖ పని తీరు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ, యాసంగి పంట సంరక్షణకు రాబోయే పది రోజులు చాలా కీలకమని, అధికారులు అప్రమత్తంగా ఉంటూ సాగు నీరు, విద్యుత్తు సరఫరా అవసరమైన మేర పంట పొలాలకు చేరేలా చూడాలని, వ్యవసాయ శాఖకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండాలని సిఎస్ విద్యుత్ అధికారులను ఆదేశించారు. భారీ నీటి పారుదల శాఖ పరిధిలోని రిజర్వాయర్లలో అవసరమైన మేర సాగునీరు అందుబాటులో ఉందని, పంటలకు సమృద్ధిగా నీరు విడుదల చేయడం జరుగుతుందని, విడుదల చేసిన నీరు చివరి ఆయకట్టు వరకు చేరేలా అధికారులు సమర్థవంతమైన పర్యవేక్షణ చేయాలని అన్నారు.
యాసంగి లో 77 లక్షల ఎకరాలలో సాగు జరుగుతోందని, ముఖ్యంగా వరి పంట 54.82 లక్షల ఎకరాల సాగు జరిగిందని, గత సంవత్సరం కంటే 2 లక్షల 70 వేల ఎకరాలు వరి, లక్ష ఎకరాల మొక్కజొన్న పంట అధికంగా పండుతుందని అన్నారు. సిద్దిపేట, జనగామ, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి, వనపర్తి మొదలగు జిల్లాలో కొన్ని సమస్యలు ఉన్నాయని వీటిని పక్కగా పర్యవేక్షిస్తూ పొలాలు ఎండిపోకుండా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. చివరి ఆయకట్టు పొలాలకు సాగునీరు రాక పోవడం, భూగర్భ జలాలు తగ్గిపోవడం వల్ల కొంత మేరకు రైతులు ఇబ్బందులకు గురి కావడం గమనించామని అన్నారు. ప్రాజెక్టు నుంచి విడుదల చేసిన ప్రతి నీటి చుక్కను పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సీఎస్ కలెక్టర్లకు సూచించారు. ఎస్సారెస్పీ, ఎస్సారెస్పీ స్టేజి 2, నాగార్జున సాగర్, ఏఎంఆర్ లిఫ్ట్ , కల్వకుర్తి , ఇతర ప్రాజెక్టుల కింద నిర్దేశిత పంట పొలాలకు సాగునీరు అందాలని సీఎస్ తెలిపారు. రాబోయే 10 రోజుల్లో క్షేత్రస్థాయి నుంచి వచ్చే డిమాండ్ అనుగుణంగా సాగునీరు విడుదల చేస్తూ రైతుల పొలాలు ఎండిపోకుండా





కాపాడాలని సిఎస్ ఆదేశించారు. ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా ఎక్కడ లోటు రాకుండా చూసుకోవాలని సీఎస్ డిస్కం అధికారులకు సూచించారు. ప్రస్తుతం ఉన్న పీక్ డిమాండ్ కు మరో 10 నుంచి 15 శాతం పెరిగినా తట్టుకునేలా విద్యుత్ వ్యవస్థ సన్నద్ధంగా ఉండాలని సీఎస్ పేర్కొన్నారు. సాగు నీరు సరఫరా, పంటల పరిస్థితుల పై పత్రికల లో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు స్పందించాలని, రైతులు ఆందోళనకు గురికా కుండా సమృద్ధిగా సాగు నీటి సరఫరా అవుతుం దని భరోసా కల్పించాలని, క్షేత్రస్థాయిలో వచ్చే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్క రిస్తూ ఉండాలని అన్నారు. రాబోయే 10 రోజులపాటు వ్యవసాయ శాఖ అధికారులు ఫీల్డ్ లెవెల్ లో రైతులతో సంప్రదింపులు జరుపుతూ ఉండాలని అన్నారు. సాగు నీరు ఇబ్బందులు ఏర్పడే జిల్లాలలో మండలాల వారీగా తహసిల్దార్, నీటిపారుదల శాఖ ఇంజనీర్, వ్యవసాయ అధికారితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విస్తృతంగా పర్యటించాలని అన్నారు.రాష్ట్రంలో ఉన్న గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో కలెక్టర్, అదనపు కలెక్టర్ ల తనిఖీ తర్వాత పరిస్థితులలో మార్పులు వచ్చాయని, పిల్లలకు అందించే ఆహార నాణ్యత పెరిగిందని, కామన్ మెన్యూ డైట్ పక్కాగా అమలు అవుతుందని అన్నారు. సింగిల్ యూసెజ్ ప్లాస్టిక్ నిషేధం సంబంధించి ప్రజలను భాగస్వామ్యం చేస్తూ చర్యలు తీసుకోవాలని సిఎస్ తెలిపారు. ఈ సమావేశంలో డీఎస్ఓ రాజేందర్, డి ఎం శ్రీకాంత్, ఎస్సీ ఎన్పీడీసీఎల్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేర రహిత సమాజ నిర్మాణంలో సీసీ కెమెరాలు కీలకం

**కూకట్పల్లి తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**
శాంతి భద్రతలను కాపాడుతూ నిరంతరం ప్రజలకు సేవలందిస్తున్న బాలానగర్ పోలీసుల పనితీరు భేషుగ్గా ఉందని బాలానగర్ ఏసీపీ హనుమంతా రావు అన్నారు. సోమవారం బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలోని రాజు కాలినిలోని ఎలిమ్ ఏం.బి చర్చ్ కమిటీ వారు ఏర్పాటు చేసినా 13 సీసీటీవీ కెమెరాలను సీఐ నర్సింహా రాజు, ఎస్ఐ రాంనారాయణ్, చర్చ్ కమిటీ సభ్యులతో కలిసి ఏసీపీ హనుమంతా రావు ప్రారంభించారు. ఈ సందర్బంగా ఏసీపీ హనుమంతా రావు మాట్లాడుతూ ప్రస్తుతం బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ ప్రాంతాలలో దోపిడీ, దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టే విధంగా భద్రతాపరమైన చర్యలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకమైందని ఏసీపీ హనుమంతా రావు పేర్కొన్నారు. ఈ సందర్భంలో ప్రతి ఇంటి యజమాని సీసీటీవీ వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా స్థానికంగా భద్రతను మెరుగుపరచుకోవాలని సూచించారు. సీసీటీవిలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు



జరగకుండా నిరోధిస్తాయని, వాటి ప్రాముఖ్యతను ప్రతిఒక్కరూ గుర్తించాలన్నారు.
అనంతరం సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో అనుమానాస్పద వ్యక్తులు, సంఘవిద్రోహ శక్తులు స్థానికంగా సంచరిస్తున్నారని అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండడం ఏంతో అవసరం అన్నారు. కెమెరాలు నేరస్థులపై గట్టి నియంత్రణ సాధించడానికి ముఖ్యమైన సాధనం" అని పేర్కొన్నారు. ఏమైనా అనుమానిత వ్యక్తులు పరిసర ప్రాంతాల్లో సంచరిస్తే వెంటనే పోలీసులకు డయల్ 100 లేదా 9490617444 సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జైపాల్, జ్యోతి బాబు, పరంజ్యోతి (సోను), సందీప్, రవి కుమార్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.





## ఆన్‌లైన్ ద్వారా మధ్యాహ్న భోజన చెల్లింపులకు చర్యలు

- భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపెల్లి జిల్లాలో పైలట్ ప్రాజెక్టు అమలు
- మధ్యాహ్న భోజనంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన విద్యాశాఖ కార్యదర్శి

**పెద్దపల్లి- తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**
ఆన్‌లైన్ ద్వారా మధ్యాహ్న భోజన చెల్లింపులకు చర్యలు తీసుకుంటున్నామని విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ అన్నారు.సోమవారం హైదరాబాద్ నుంచి విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ , విద్యాశాఖ సంచాలకుల నరసింహారెడ్డితో కలిసి మధ్యాహ్న భోజన పథకం బిల్లుల చెల్లింపు పై జిల్లా కలెక్టర్లు విద్యాశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ మాట్లాడుతూ, ట్రెజరీ ద్వారా మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపు ప్రక్రియ ఆలస్యం అవుతుందని, నేరుగా ఆన్ లైన్ నుంచే మధ్యాహ్న భోజనం బిల్లులు చెల్లించేందుకు గల అవకాశాలను విద్యాశాఖ పరిశీలిస్తుందని అన్నారు.రాష్ట్రంలో ముందస్తుగా భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద ఆన్ లైన్ బిల్లులో చెల్లింపు ప్రారంభిస్తున్నామని ఆమె తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి జిల్లాలలో ముందుగా ఒక మండలాన్ని ఎంపిక చేసుకుని, నెలరోజుల పాటు ఆ మండలం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన బిల్లులను ఆన్ లైన్ ద్వారా త్వరితగతిన చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు .పైలెట్ ప్రాజెక్టు నుంచి వచ్చే ఫలితాల ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా ఆన్లైన్ చెల్లింపులు జరపడానికి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్ధ పాలనతో ఎండుతున్న పంటలు



**ధర్మారం - తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**
కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్ధ పాలనతొ సాగు నీరందక వరి పంటలు ఎండుతున్నాయని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అరొపించారు. ధర్మారం మండలం నంది మేడారం రిజర్వాయర్ నుండి ఎస్సారెస్పీ డి.83 బి కాల్వకు అను సంధానం చేసేందుకు తవ్విన కాలువను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సోమవారం స్థానిక నాయకులు , రైతులతొ కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాజి మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ ఈ కాలువను 13 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టగా పనులు 90 శాతం వరకు పూర్తయ్యాయని మిగతా పనులను చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం , ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విఫలమయ్యారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ధ్వజమెత్తారు. ఈ కాల్వను పూర్తి చేస్తే ఎండపల్లి ,వెల్గటూరు మండలాల్లోని సుమారు 16 వేల ఎకరాలకు ఎస్సారెస్పీ చివరి ఆయకట్టుకు సంవృద్దిగా సాగు నీరు అందుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు అవుతున్నా ధర్మపురి నియోజకవర్గంలొ చెప్పు కొవడానికి ఒక్క పని కూడా లేదని, కెసిఆర్ ప్రభుత్వ హయంలో నియోజకవర్గంలో చేసిన పనులు తప్ప, కొత్తగా ఏమి జరుగలేదని అన్నారు. జగిత్యాల జిల్లాలోని రొళ్ల వాగును సైతం పూర్తి చేయడంలో విఫలమయ్యారని , ఈ రెండు పనులను పూర్తి చేయడంతొ పాటు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామలను నెరవేర్చాలని మాజి మంత్రి కొప్పుల ఈశ్వర్ డిమాండ్ చేశారు. మాజి మంత్రి వెంట మేడారం ఫ్యాక్స్ చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి,నాయకులు, రైతులు ఉన్నారు.

## ప్రేమకు అడొస్తుందని ప్రియురాలి తల్లిపై దాడి చేసిన ప్రేమోన్మాది

**కరీంనగర్, తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**
రామడుగు మండలం వన్నారం అనుబంధ గ్రామమైన సుద్దాలపల్లిలో తమ ప్రేమకు అడొస్తుందనే కారణంగా ప్రియురాలి తల్లి చామంతిపై దాడి చేసి గొంతు నులిమి చంపడానికి ప్రేమోన్మాది ప్రయత్నం చేశాడు.సుద్దాలపల్లి గ్రామానికి చెందిన దూట రాజ్ కమార్, జాడి సుస్మిత గత కొంతకాలంగా ప్రేమించుకున్నారు. కూతురు ప్రేమను తల్లిని చామంతి వ్యతిరేకిస్తు సుష్మితను మందలించింది. పక్షవాతంతో మంచం పట్టిన తండ్రి పరిస్థితి వివరించి కూతురు మనసు మార్చాలని యత్నించారు. మరొక వ్యక్తితో నిశ్చితార్థం జరుగుతుందని తెలుసుకున్న నిందితుడు రాజ్ కుమార్ తమ ప్రేమకు అడ్డు వస్తుందనే నెపంతో ఎలాగైనా చామంతిని చంపాలనే కసితో బహిరంగంగానే తీవ్రంగా కొట్టాడు. గొంతు నులిమి చంపే ప్రయత్నం చేశాడు. స్థానికులు రాజ కుమార్‌ను అడ్డుకోవడంతో ప్రాణాపాయం నుంచి చామంతి బయటపడ్డారు. చామంతి పోలీసులకు ఫిర్యాదు చేయ డంతో వీడియో ఎవిడెన్స్‌తో రాజ్ కుమార్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

## పదో తరగతి విద్యార్థులకు పరీక్షల కిట్ అందజేత



**మహబూబాబాద్ తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**
మరిపెడ ఉన్నత పాఠశాలలో శ్రీ రాఘవ విద్యానికేతన్ 1996 – 97 బ్యాచ్ పూర్వ విద్యార్థులైన కుదురుపాక రాజేందర్, రాచకొండ రామచంద్రయ్య, రేపాల యాదయ్య, చింతకుంట్ల కోటిరెడ్డి, రత్నం భాస్కర్, షేక్ జానీ, డి. ఉపేందర్, సిహెచ్. సతీష్ ల ఆధ్వర్యంలో 5000 రూపాయల విలువైన పదవ తరగతి పరీక్షా సామాగ్రి కిట్‌లను విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎర్ర అనంత రావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థులను గుర్తించి, వారి యొక్క ప్రగతిని ఆశించి దాతలు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందజేయడం అభినందనీయం అన్నారు. దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా దాత రేపాల యాదయ్య మాట్లాడుతూ పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించినటువంటి విద్యార్థికి ఐదువేల రూపాయల బహుమతి అందజేయనున్నట్లు ప్రకటించారు. అలాగే పాఠశాలకు అవసరమైన 10 కుర్చీలు కూడా అందజేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్టాఫ్ సెక్రటరీ బయగాని రామ్మోహన్, ఉపాధ్యాయ బృందం జనార్ధనా చారి, దేవుల, శ్రీశైలం, నెహ్రూ, స్వప్న, ప్రకాష్, శౌరి, రమేష్ రెడ్డి, లెనిన్, ప్రసాదరావు, సారయ్య, జహేదా, అనిత, రాజకుమారి, సుధా, మంజుశ్రీ, భువనేశ్వరి, శంకర్, పాల్గొన్నారు.

## ప్రీ ఫైనల్ పరీక్ష వేళలు మార్పు సరికాదు



**నెక్కొండ, తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**
రంజాన్ మాసం పేరు చెప్పి పదవ తరగతి ప్రీ ఫైనల్ పరీక్ష వేళల్లో మార్పులు చేస్తూ విద్యాశాఖ తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నెక్కొండ శాఖ ఆధ్వర్యంలో ఎంఈఓ రత్నమాలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తిప్పారపు గణేష్ మాట్లాడుతూ.. వేసవికాలంలో ఎండలు బాగా కాస్తుండడంతో తల్లిదండ్రులు మరియు వైద్య నిపుణులు ఒంటి పూట బడులు పెట్టాలని డిమాండ్ చేస్తున్న వేళ విద్యాశాఖ రంజాన్ మాసంలో ఉద్యోగుల కోసం మిట్ట మధ్యాహ్నం ప్రీఫైనల్స్ ఎగ్జామ్స్ పెట్టడం సిగ్గుచేటన్నారు. రంజాన్ మాసం కు విద్యార్థులకు ఏం సంబంధం ఉందో విద్యాశాఖ అధికారులు తెలుపాలని అన్నారు. ఈ చర్యను ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని పరీక్ష సమయాలను మార్పులు చేర్పులు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి కిరణ్, కార్యకర్తలు గణేష్, హరీష్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమా..



**నర్సంపేట తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**
రాష్ట్ర ప్రభుత్వం పదవ తరగతి విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతుందని రంజాన్ పేరుతో ఓ వర్గానికి వంత పాడుతూ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తుంది వెంటనే ఎస్ఎస్సిఇఆర్టి తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని పరీక్ష సమయాలు ఉదయం వేళలో నిర్వహించాలని ఏబీవీపీ వరంగల్ జిల్లా కన్వీనర్ గజ్జల దేవేందర్ కోరారు. నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వరంగల్ డీఈఓకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ వరంగల్ జిల్లా కన్వీనర్ గజ్జల దేవేందర్ మాట్లాడుతూ.. వేసవికాలంలో ఎర్రటి ఎండలను చూసి తల్లిదండ్రులు మరియు విద్యావేత్తలు వైద్యులు ఒంటిపూట బడులు నడపాలని విజ్ఞప్తి చేస్తుంటే, తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ పాఠశాల దిక్కుమాలిన నిర్ణయాన్ని తీసుకోవడం సిగ్గుచేటని అన్నారు, ఈనెల 6వ తేదీ నుండి జరిగే పదవ తరగతి ప్రీ ఫైనల్ పరీక్ష వేళలో రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్నము 12:15 నుండి 3:15 వరకు సమయం నిర్ణయిస్తూ స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఒక సర్కులర్‌ను రిలీజ్ చేయడం సరికాదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పరీక్ష సమయాలు ఉదయం వేళలో నిర్వహించాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుందనీ, లేదంటే జరగబోయే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట కార్యదర్శి రాకం రాకేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోల్ల అజయ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబానికి బియ్యం అందజేత

**చిన్నకోడూర్, తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**
చిన్నకోడూరు మండల కేంద్రంలో నిరుపేద కుటుంబనికి చెందిన రాళ్లబండి లింగం కూతురు వివాహానికి చిన్నకోడూరు మండల కాంగ్రెస్ నాయకులు 50 కిలోల బియ్యన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రాజకీయ నాయకుడు నిరుపేద కుటుంబనికి తన వంతు సహాయం చేసినప్పుడే జీవితానికి ఒక నిజమైన అర్థం ఉంటుందాన్నారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్, ఉప అధ్యక్షులు సందబోయిన పర్శరాం,ఫిషర్మెన్ జిల్లా కార్యదర్శి గుండు వెంకట్, ఎస్సి సెల్ మాజీ కార్యదర్శి మిట్టపల్లి కనకరాజు యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఉడుతా జయంత్,మాజీ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్,యూత్ కాంగ్రెస్ తాజా ఉప అధ్యక్షులు ఉడుతా ప్రశాంత్,వికలాంగుల విభాగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సింగిరాల రాజు, పాల్గొన్నారు.

# దేశీయ బీమా రంగాన్ని ప్రమాదంలో పడేసింది

**హన్మకొండ, తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**
దేశంలో సామాన్య ప్రజలపై భారాలను మోపుతూ కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేసే మోడీ సర్కార్ కార్మిక రైతు ప్రజా వ్యతిరేక బడ్జెట్‌ను నిరసిస్తూ పోరాడాలని ఏఐకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ పిలుపునిచ్చారు. సోమవారం రామనగర్ లోని సుందరయ్య భవన్‌లో సిఐటియు, ఏఐఏడబ్ల్యూ, ఏఐకేఎస్ హనుమకొండ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో "కేంద్ర బడ్జెట్ – ప్రజలపై భారాలు" అనే అంశంపై జిల్లా సెమినార్ సారంపల్లి వాసుదేవరెడ్డి టీ ఉప్పలయ్య నాగరాజు అధ్యక్షతన జరిగింది ఈ సెమినార్‌కు ముఖ్య వక్తగా హాజరైన ఏఐకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ మాట్లాడుతూ బడ్జెట్ లోటును పూడ్చేందుకు ప్రభుత్వ రంగ సంస్థల్లోని 47వేల కోట్ల రూపాయల విలువ చేసే వాటాలను విక్రయించాలని ప్రతిపాదించారని భీమా రంగంలో 74 శాతం నుండి 100 శాతం వరకు విదేశీ పెట్టుబడులను అనుసరిస్తూ దేశీయ బీమా రంగాన్ని ప్రమాదంలో పడేసిందని ఆయన విమర్శించారు కేంద్ర బడ్జెట్‌లో పారిశ్రామిక రంగానికి 5300 కోట్లు మాత్రమే కేటాయించడం అన్యాయమని ఆయన అన్నారు ప్రభుత్వ రంగ సంస్థలైన నవరత్నాలు దేశంలో ఉన్న 78 మినీ రత్నాలను ప్రైవేటీకరించడం అమ్మి వేయడం కార్మిక సంస్కరణలు వేగవంతం చేసే చర్యలు చేపట్టారని తక్షణమే వాటిని ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు



తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్‌లు మాట్లాడుతూ రాష్ట్రం నుంచి పన్నుల రూపంలో ఏటా 26 వేల కోట్లు కేంద్రానికి వెళ్తున్నాయి కానీ రాష్ట్రానికి సంబంధించిన ప్రధానమైన ప్రాజెక్టులకు నిధుల ప్రతిపాదన మాత్రం బడ్జెట్లో లేదని వారు తీవ్రంగా మండిపడ్డారు తెలంగాణ రాష్ట్రం నుండి ఇద్దరు కేంద్ర బిజెపి ప్రభుత్వంలో మంత్రులుగా 8 మంది ఎంపీలు పార్లమెంటులో తెలంగాణ నుండి ప్రాతినిథ్యం వహిస్తున్నారని వారు తెలంగాణ అభివృద్ధి కోసం పాటుపడుతామని ఫోజులు కొట్టి తెలంగాణకు ఈ బడ్జెట్లో ఏం తీసుకువచ్చారో ప్రజలకు సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. కాజీపేట రైల్వే డివిజన్ హామీ అమలు కాలేదని వరంగల్ టు హైదరాబాద్ ఇండస్ట్రియల్ కారిడార్ ఊసే లేదని బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ గురించి మాట మాత్రం కూడా బడ్జెట్లో లేదని వారు తీవ్రంగా మండిపడ్డారు కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హెూదా కల్పించాలని ఈ సందర్భంగా బుర్రి ప్రసాద్ రాగుల రమేష్ లు డిమాండ్ చేశారు పెట్టుబడిదారుల మెప్పుకోసం కార్మిక చట్టాలను మార్చి 4 లేబర్ కోడ్లను ఏప్రిల్ నుండి అమలు చేయడం కోసం ప్రభుత్వం పూనుకుంటుందని దీనివలన కార్మికుల శ్రమను ఏదెచ్చగా దోచుకుంటూ పెట్టుబడిదారుల కు ఊడిగం చేసే విధంగా చట్టాల మార్పు చేసిందని వారు తీవ్రంగా మండిపడ్డారు
కేంద్రం ప్రవేశపెట్టిన 2025–26 బడ్జెట్ ను సవరించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లాలో మార్చి 4వ తేదీ నుండి 15వ తేదీ వరకు మండలాల్లో మండల సదస్సులు నిర్వహించాలని తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఏడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం చుక్కయ్య సిఐటియు జిల్లా ఆఫీస్ బేరర్స్ బోట్ల చక్రపాణి పుల్ల అశోక్ ఎన్ రజిత మహేష్ సంపత్ యాకయ్య వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రాఘవులు పద్మ లతోపాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## స్కాలర్ షిప్‌కు అర్హత సాధించిన తేజో కిరణ్

**నర్సంపేట, తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**
నర్సంపేట మండలంలోని ఇటుకాలపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్‌కి అర్హత సాధించారు.



ఎనిమిదో తరగతికి చెందిన బర్ల తేజో కిరణ్ స్కాలర్ షిప్ కోసం నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణత సాధించి నట్లు హెచ్.ఎం రమాదేవి తెలిపారు. తొమ్మిదో తరగతి నుండి ఇంటర్ పూర్తి అయ్యే వరకు ప్రతీ ఏటా రూ. 12వేలు నగదును ప్రభుత్వం అందిం చనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బర్ల తేజో కిరణ్‌ని హెచ్.ఎం రమాదేవి, ఉపాధ్యాయ బృందం అభినందించారు. మిగతా విద్యార్థులు తేజోకిరణ్ ని స్ఫూర్తిగా తీసుకుని స్కాలర్‌షిప్‌లు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మన్ పొన్నం మహేశ్వరి, పాఠ శాల ఉపాధ్యాయులు కిరణ్, కల్పన దేవి, రవీం దర్, డానియల్, సుధాకర్, ప్రతాప్, ఫాతిమా, ప్రభాకర్, అండాల, అరుణ, శ్రీదేవి, వెంకటయ్య, రఘుపతి పాల్గొన్నారు.

## స్కాలర్ షిప్‌కి అర్హత




**నర్సంపేట,తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**
నర్సంపేట మండలంలోని మహేశ్వరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన పోగుల అక్షయ నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్‌కి అర్హత సాధించింది. ఎనిమిదో తరగతికి చెందిన పొగుల అక్షయ స్కాలర్ షిప్ కోసం నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణత సాధించినట్లు హెచ్‌ఎం స్వరూప తెలిపారు. తొమ్మిదో తరగతి నుండి ఇంటర్ పూర్తి అయ్యే వరకు ప్రతీ ఏటా రూ. 12వేలు నగదును ప్రభుత్వం అందించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పొగుల అక్షయని హెచ్‌ఎం స్వరూప, ఉపాధ్యాయ బృందం అభినందించారు. మిగతా విద్యార్థులు అక్షయని స్ఫూర్తిగా తీసుకుని స్కాలర్ షిప్ లు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అర్జున్ సాగర్, వేణు బాబు, శ్రీలత, రాజేశ్వరి, రమేష్, రేఖ, శ్రీలత, కరుణాకర్ పాల్గొన్నారు.

## పిజేపిఎస్ 8వ వార్షికోత్సవం



**నర్సంపేట, తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**
పాకాల పత్రిక విలేకరుల పరస్పర సహకార సంఘం 8 వ వార్షికోత్సవం నర్సంపేట పట్టణంలోని పద్మశాలి ఫంక్షన్ హాల్ లో సంఘం అధ్యక్షుడు కారుపోతుల విజయ్ కుమార్ గౌడ్ అధ్యక్షతన సోమవారం ఘనంగా నిర్వహించారు. నర్సంపేట ప్రింట్ మీడియా ఆధ్వర్యంలో జర్నలిస్టుల అభివృద్దే లక్ష్యంగా గత 8 సంవత్సరాలు జర్నలిస్టుల పరపతి సహకార సంఘం నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడ్ తెలిపారు. ఒకరికొరకు పరస్పరం సహకారం చేసుకుంటూ ముందుపోవాలని ఈ సందర్భంగా సూచించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఏకగ్రీవంగా నూతన కార్యవర్గం ఎన్నిక పాకాల పత్రిక విలేకరుల పరస్పర సహకార సంఘం నూతన కమిటీని ఎన్నికల అధికారులుగా పోడేటి అశోక్, కాసర్ల నరసింహరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. నూతన అధ్యక్షులుగా కోదాటి గోపాలకృష్ణ, కార్యదర్శిగా రడం శ్రీనివాస్ గౌడ్,ఉపాధ్యక్షులుగా పాలంచ సత్యనారాయణ కోశాధికారిగా సామల అనిల్ కుమార్,సహాయ కార్యదర్శిగా కందుల శ్రీనివాస్ గౌడ్,గౌరవ అధ్యక్షులుగా వేములపల్లి వెంకటరామయ్యలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పిట్టల కుమారస్వామి,శీలం రమేష్,వడ్లకొండ పవిత్రన్ గౌడ్,తాళ్లపల్లి చంద్రమౌళి గౌడ్,కర్ల వెంకటరెడ్డి, మచ్చిక రమేష్ గౌడ్, పెండెం శివానంద్,జూలూరి హరిప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబానికి ఎమ్మెల్యే గండ్ర పరామర్శ



**గోరి కొత్తపల్లి, తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**
అప్పుల బాధతో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన రైతు బండారి రవి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు సోమవారం బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి ఆయన పరామర్శించారు రవి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా రైతు రవి కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే మాట్లాడారు కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటామని తెలిపారు ఆర్థిక సాయం అందించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు క్రిష్ణయ్య,సీనియర్ నాయకులు చిగురుమామిడి కుమారస్వామి ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## హాల్ టికెట్స్ ఇవ్వని కాలేజీలపై చర్యలు తీసుకోవాలి

**హన్మకొండ, తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**
కాకతీయ యూనివర్సిటీలో ఎబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ మాట్లాడుతూ జిల్లాలో ప్రైవేట్ జూనియర్ కాలేజీ యాజమాన్యలు విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇవ్వకుండా విద్యార్థులను ఫీజుల పేరుతో ఇబ్బంది పెడుతున్నాయని అన్నారు కనీస వసతులు లేకుండా ఎలాంటి పరిమిషన్ లేకుండా కాలేజీలు నడుపుతూ విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వేయిల రూపాయలు వసూల్ చేస్తున్న కానీ విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ జూనియర్ కాలేజీలా పైన చర్యలు తీసుకోకుండా కాలేజీలకు తోత్తుగా వ్యవహరించడం సిగ్గు చెటని అన్నారు ఇంటర్ మీడియట్ పరీక్షలు ప్రారంభం అవుతున్న క్రమంలో జూనియర్ కాలేజీలు విద్యార్థులనుండి అధిక మొత్తంలో ఫీజులు కట్టాలని లేని పోనీ ఫీజులు వేసి మొత్తం ఫీజు కడితేనే హాల్ టికెట్స్ ఇస్తామని విద్యార్థులకు చెప్పడంతో విద్యార్థులు మానసికంగా ఇబ్బంది పడుతున్నారని అన్నారు హాల్ టికెట్స్ ఇవ్వకపోతే కాలేజీలా ముందే ఎబీ ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని అన్నారు ఈ సమావేశంలో ఏబీఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ధార సురేష్ కెయూ ఏ బీఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి బండారి పృథ్వి రాజ్ ఉపాధ్యక్షులు అర్షం చరణ్ సాయి తదితరులు పాల్గొన్నారు.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala, Dharmasag Hanmakonda, 506151.Editor:BOLLEPAKA RAJESH. RNI:TELTEL/2013/ 88710. Contact: 9493669669. Email: telanganamuchatlu.in@gmail.com.Website : www.telangana-muchatlu.in